తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
18 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

## బడులలో అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి

○నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెడతాం ○వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి

○కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 జనం సాక్షి :**
ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ చాంబర్ లో సోమవారం ఆయన కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అసంపూర్తి పనులను గుర్తించి, విద్యార్థులు సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కూడా తాగునీరు, టాయిలెట్స్ వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, నూటికి నూరు శాతం పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విషయమై ఉన్నతాధికారులను సంప్రదించి మంజూరు చేయిస్తానని తెలిపారు. అయితే పనులను పూర్తి చేయించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని హితవు పలికారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు, మరమ్మతుల కోసం వీబీజీరాంజీ పథకం కింద ప్రతిపాదనలు పంపాలని, నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ



చూపాలన్నారు.
జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంలను వేగవంతంగా కుట్టించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉన్న బడులలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బోధకులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేలా కృషి చేయాలన్నారు.పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మంది నుండి ఏమేరకు బకాయిలు రాబట్టగలిగారు, ఇంకా ఎంత మంది సీ.ఎం.ఆర్ కు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు సముఖంగా ఉన్నారు తదితర వివరాలను ఆరా తీశారు. బకాయిలు చెల్లించని మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పంచాయతీ శాఖ పనితీరును సమీక్షిస్తూ, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా రోజువారీగా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనూ ఇంటింటి చెత్తను వెంటదివెంట తరలించేందుకు వీలుగా డంపింగ్ యార్డ్ మల్టిపుల్ పాయింట్స్ ను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీ.ఈ.ఓ పి.అశోక్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనంసాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్.వై. గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 52 ఫిర్యాదులు, అందాయి.ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ నిర్వహించి, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన అంశాలను స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 17 (జనం సాక్షి);**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 136 దరఖాస్తులు వచ్చాయి.వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని ఆదేశించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 02 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి,పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో



నిర్వహించిన ప్రజావాణిలో 07 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు,మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు.బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 11,చందుర్తి మండలం 02, ఇల్లంతకుంట మండలం 07, గంభీరావుపేట మండలం 07, కోనరావుపేట మండలం 15,ముస్తాబాద్ 18,రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 20, వీర్నపల్లి మండలం 08, వేములవాడ అర్బన్ మండలం 07,వేములవాడ రూరల్ మండలం 05, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి) :**
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా డీఆర్వో స్వామి, శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎం క్యాంపు కార్యాలయం, చీఫ్ సెక్రటరీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, 30 రోజులు దాటిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు లాగిన్ లో అప్డేట్ చేయించాలని సూచించారు. పింఛన్ల దరఖాస్తు సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులు ఎవరు మిస్ కావద్దని సూచించారు.

మిగతా 2లో

## కల్యాణ లక్ష్మి పథకం నిలిపివేయడంపై బీఆర్ఎస్ ధర్నా



**ఇందల్వాయి ఆగస్టు 17( జనం సాక్షి )**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయాలని హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా అందుకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, పథకాన్ని అమలు చేయడం చేతకాకపోవడం వల్లే హైకోర్టు ద్వారా అమలు నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు, తక్షణమే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అమలు చేయాలని టిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు, నిరుపేదలకు వరంగా మారిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని అమలు చేయలేక ప్రభుత్వమే నాటకలాడి ప్రైవేట్ వ్యక్తుల చేత ఫిల్ దాఖలు బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మార్వో బాలయ్య ఎంపీడీవో అనంతరావుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పాశం కుమార్ డీజే గంగాధర్ మహేష్ చింతల దాసు తదితరులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు




## ప్రజావాణికి అధికారుల హాజరు



**గంభీరావుపేట ఆగస్టు 17 జనం సాక్షి;**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, వినతులను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, ఆయా శాఖల పరిధిలోని సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాజేందర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని పరిశీలించి, సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సంతానం ఆరోగ్యం సౌభాగ్యం కోసం భక్తుల ప్రార్థనలు

**గంభీరావుపేట ఆగస్టు 17 (జనం సాక్షి);**హిందూ సంప్రదాయంలో నాగుల పంచమికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమి రోజున నాగదేవతలను భక్తిశ్రద్ధలతో పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో భక్తులు నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పుట్టలకు పూజలు చేసి పసుపు, కుంకుమ, పూలు సమర్పిస్తూ కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖసంతోషాలు, సంతానం, పంటల సమృద్ధి కోసం మొక్కులు చెల్లించుకుంటారు. నాగదేవతలకు ప్రత్యేక స్థానంహిందూ పురాణాల్లో నాగులకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. ఆదిశేషుడు, వాసుకి, తక్షకుడు, కాళీయుడు వంటి నాగుల ప్రస్తావన పురాణాల్లో కనిపిస్తుంది. శ్రీమహావిష్ణువు ఆదిశేషునిపై శయనిస్తారని, పరమశివుని మెడలో నాగు ఆభరణంగా ఉంటుం దని భక్తులు విశ్వసిస్తారు. దీంతో నాగులను దైవ స్వరూపంగా భావించే సంప్రదాయం భారతీయ సంస్కృతిలో బలంగా ఏర్పడింది.నాగుల పంచమి రోజున నాగదేవతలను పూజించడం ద్వారా కుటుంబానికి నాగదోషాలు తొలగిపోతాయని, శు భం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా వివాహం, సంతానం, కుటుంబ శ్రేయస్సు కోసం మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం అనేక ప్రాంతాల్లో కనిపిస్తుంది.ఆస్తీక మహర్షి కథనాగుల పంచమికి సంబంధించి పురాణాల్లో



ప్రముఖంగా చెప్పుకునే కథల్లో ఆస్తీక మహర్షి కథ ఒకటి. కశ్యప మహర్షికి కద్రువ అనే భార్య ఉండేదని, ఆమెకు అనేకమంది నాగపుత్రులు జన్మించారని పురాణ కథనం. అనంతరం నాగులకు ఒక శాపం రావడంతో వారి వంశం ప్రమాదంలో పడింది.నాగులపై ఆగ్రహంతో జనమేజయ మహారాజు సర్పయాగం నిర్వహించాడని మహాభారత కథనం చెబుతుంది. . దీంతో ప్రజలు, పశువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారని పురాణ కథనం.శ్రీకృష్ణుడు కాళీ యుడిని అదుపులోకి తీసుకుని యమునా నదిని ప్రజలకు సురక్షితంగా చేశాడని చెబుతారు.. కొందరు ఉపవాసం ఉండి పూజలు నిర్వహించడం కూడా ఆనవాయితీగా ఉంది.పంటలు బాగా పండాలని, కుటుంబంలో ఎలాంటి అపశ్రుతులు చోటుచేసుకోకూడదని, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు కలగాలని భక్తులు నాగదేవతలను వేడుకుంటారు.పాములకు నేరుగా పాలు తాగించడం వాటి సహజ ఆహారం కాదు. పాములను పట్టుకుని పూజించడం లేదా వాటిని ఇబ్బందులకు గురిచేయడం కంటే నాగదేవతను ప్రతీకాత్మకంగా పూజించడం, వన్యప్రాణులను రక్షించడం ఉత్తమమైన మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఆలయా లకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు .పురాణ కథలు, సంప్రదాయాలు, ప్రకృతి పరిరక్షణ సందేశా న్ని కలగలిపిన నాగుల పంచమి తరతరాలుగా కొనసాగుతున్న విశిష్టమైన పర్వదినంగా నిలిచింది. భక్తి, విశ్వాసంతో పాటు ప్రకృతిలోని ప్రతి జీవిని గౌరవించాలనే సందేశాన్ని ఈ పండుగ సమాజానికి అందిస్తోంది.

## బీడీ కార్మికులు వృద్ధులకు పెన్షన్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**మెట్ పల్లి ఆగస్టు 17( జనం సాక్షి )**బీడీలు చేసే మహిళలకు బీడీ పెన్షన్ వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్‌పల్లి లోని పాత బస్‌స్టాండ్ ప్రాంగణంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ 2014లో కేసీఆర్ బీడీ పెన్షన్‌ను ప్రారంభించారని, దేశంలోనే బీడీ కార్మికులకు ప్రత్యేక పెన్షన్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. మొదట రూ 1,000 పెన్షన్ అందించి, అనంతరం రూ.2,000కు పెంచారని, ఈ పెన్షన్‌తో బీడీ కార్మిక మహిళలు ఆత్మగౌరవంతో జీవించారని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో లక్షలాది మందికి ఆసరా పెన్షన్లు అందించామని, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నోట్ల రద్దు అయిన పెన్షన్లు ఆపలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వితంతులకు పెన్షన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. .ఎన్నికల సమయంలో రూ.4,000 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం రూ.2,000 పెన్షన్ అయినా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని



కోరారు.అదేవిధంగా కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని, కేసీఆర్ కిట్‌ను తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే సంజయ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం బీడీ కార్మిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మెట్‌పల్లి ఆర్డీఓ వినతిపత్రం అందజేశారు .బీడీ కార్మిక మహిళలకు మరియు వృద్ధాప్య పెన్షన్ వెంటనే మంజూరు చేసి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని వినతిపత్రం ద్వారా కోరారు.



# నాగుల పంచమి రోజు కొండచిలువ కలకలం

**గంభీరావుపేట, ఆగస్టు 17 (జనం సాక్షి):** నాగుల పంచమి పర్వదినం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కొండచిలువ ప్రత్యక్షమై కలకలం రేపింది. మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం తోట సమీపంలో కొండచిలువ కనిపించడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు .సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారి జ్యోతి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని రిస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. కొంతసేపు శ్రమించి కొండచి లువను సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం



దానిని జనావాసాలకు దూరంగా అటవీ ప్రాంతంలో వదిలేందుకు తరలించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి జ్యోతి మాట్లాడుతూ.. కొండచిలువ కనిపించినప్పుడు ప్రజలు భయపడి దానిని చంపేందుకు ప్రయత్నిం చకుండా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందిం చాలని సూచించారు. పాములు, ఇతర వన్యప్రా ణులను ఇబ్బంది పెట్టకుండా వాటి రక్షణకు సహక రించాలని కోరారు.నాగుల పంచమి రోజునే కొండ చిలువ కనిపించడంతో ఈ ఘటన స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

# పెండింగ్ బిల్లుల విడుదల 13 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల మంజూరుకు



**కామారెడ్డి జిలా ్ల ప్రతినిధి ఆగస్టు17(జనం సాక్షి)**ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి 13 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతి పత్రం అందజేశారు.నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తక్కువ వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, భవిష్యత్‌లో పెరగనున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 13 సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గోలి లింగాల గేట్, గిద్ద, వెల్లుట్ల, సోమార్పేట్, దుర్గం, గౌరారం (కలాన్), గుర్జాల్, ధర్మారావుపేట్, కుప్రియాల్, తిమ్మోజీవాడి, లింగంపల్లి, మెంగారం, లింగంపల్లి ఖుర్ద్ ప్రాంతాల్లో నూతన సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.అదేవిధంగా వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరగా విడుదల చేసి, పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన నిధులు అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ అందించిన వినతి పత్రంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల విడుదలతో పాటు 13 నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, త్వరలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అభివృద్ధి పనులకు నిధులు సాధించేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న కృషిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అనధికారిక ప్రెస్ స్టిక్కర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో వినతి



**రాయికల్ ఆగస్టు17జనం సాక్షి** :రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వాహనాలపై అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు, గుర్తులు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజఐజేయూ రాయికల్ యూనిట్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు టియుడబ్ల్యూజే-ఐజేయు అధ్యక్షులు గుర్రాల వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సమాచార,ప్రజాసంబంధాల శాఖ గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ గుర్తును వినియోగించేందుకు అర్హులని తెలిపారు.అలాగే వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లపై ప్రెస్ అనే పదాన్ని ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.అయితే రాయికల్ మండల వ్యాప్తంగా అనేక ప్రైవేట్ వాహనాలపై అనుమతులు లేకుండానే ప్రెస్ స్టిక్కర్లు,గుర్తులు ప్రదర్శిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు వివరించారు.ఇటువంటి చర్యల వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొనడంతో పాటు అసలైన పాత్రికేయుల విశ్వసనీయత, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ గుర్తులను వినియోగిస్తున్న వాహనాలపై సంబంధిత శాఖల ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.అలాగే పాత్రికేయుల పేరుతో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,ఉపాధ్యక్షుడు వాసరి రవి, సహాయ కార్యదర్శి లింబాద్రి, తీగుళ్ల గోపి, ఎద్దండి సభ్యులు సింగిడి శంకరయ్య,శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఉరుమడ్ల సంజీవ్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# శ్రీ పర్వతనేని లొంకరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వరద పాశం పూజ



**సిరికొండ, ఆగస్టు 17 (జనం సాక్షి):** సిరికొండ గ్రామ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పర్వతనేని లొంకరామలింగేశ్వర స్వామి ఆలయంలో వరద పాశం పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు .తెల్లవారుజాము నుంచే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన ఘట్టమైన వరద పాశం పూజను సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దట్టమైన అడవిలో ఉన్న ఆలయ పరిసరాలు భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. భక్తుల ఓం నమశ్శివాయ నామస్మరణతో అటవీ ప్రాంతం మారుమోగింది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మంచినీటి సదుపాయం, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు చేపట్టారు.భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నాం: సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ కోశాధికారి గణేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామస్థుల సహకారంతో వరద పాశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ లొంకరామలింగేశ్వర స్వామి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థులు, భక్తులు, స్వచ్ఛంద సేవకు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేగాం సాయన్న, క్యాషియర్ గణేష్ గౌడ్, శివ, చిట్యాల రాజన్న, గ్యమా దాసు, నర్సింగ్ రావు, తాళ్ల శ్రీనివాస్, ప్రవీణ్‌తో పాటు గ్రామ ప్రముఖులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు



**ఇందల్వాయి ఆగస్టు17(జనం సాక్షి)** శ్రావణ మాసంలోని తొలి సోమవారం కావడంతో పాటు నాగుల చవితి రావడంతో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, శివుడి పవిత్ర మాసం అయిన శ్రావణమాసం తొలి సోమవారం రోజు నాగుల పంచమి రావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి, శివాలయాలు పూర్తిగా ఓం నమశ్శివాయ నామస్మరణతో మారుమోగాయి, ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాలలో భక్తులు ఆలయాలకు పోటెత్తారు, దీంతో అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం స్పష్టంగా కనిపించింది, ఇందల్వాయి మండలంలోని గన్నారం శివాలయం, తీర్మాన్ పల్లి శివాలయం, ఇందల్వాయి రామాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని పుట్టలో పాలు పోసే సాంప్రదాయాన్ని కొనసాగించారు, ఉదయం నుండే ఆవు పాల కోసం భక్తులు అన్వేషణ కొనసాగించగా ఇందల్వాయి స్టేషన్ ప్రాంతంలో రాంచందర్ అనే కిరణ దుకాణ యజమాని ఉచితంగా ఆవుపాలను భక్తులకు అందించారు, అలాగే జొన్న పేలాలను సైతం ఉచితంగా అందించడంతో భక్తులు ఆయన సేవను కొనియాడారు,

# లింగంపేట్ ధర్నాకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గృహనిర్బంధం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనం సాక్షి)**కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లింగంపేట్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం నిర్వహించనున్న నిరసన, ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను పోలీసులు అడ్డుకున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.కామారెడ్డిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉన్న మాజీ ఎమ్మెల్యేను లింగంపేట్‌కు వెళ్లకుండా పోలీసులు గృహనిర్బంధం చేశారని తెలిపారు. ఆయన నివాసం చుట్టూ పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించినట్లు పేర్కొన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు విమర్శించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో పోరాటాలు చేసిన తమను కేసులు, అరెస్టులతో భయపెట్టలేరని అన్నారు. ప్రభుత్వం ఎంత అణిచివేసే ప్రయత్నం చేస్తే అంతగా ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# హుజురాబాద్ హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ ధర్నా



సైదాపూర్ ఆగస్టు 17 (జనం సాక్షి) సైదాపూర్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం కొనసాగించాలని ఈ పథకం పై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ - హుస్నాబాద్ ప్రధాన రహదారి పై సైదాపూర్ కొత్త బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సైదాపూర్ తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ కు బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రారంభించిన కల్యాణలక్ష్మి పథకం వల్ల పేదప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామాల వారీగా నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్ల వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి చెలిమెల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు తొంట రజనీకాంత్, మా చమల్ల శ్రీకాంత్, మొలగూరి చిరంజీవి, మెడవేని గోపాల్, రవీందర్ రావు ఉప సర్పంచ్ లు వినయ్, రవి, రాజు, మహిళ విభాగం నాయకురాలు దేవేంద్ర నాయకులు యు గేందర్ రెడ్డి, ఒదెలు, పైడిమల్ల తిరుపతి గౌడ్ రవీందర్, తిరుపతి, ఐలయ్య, వేణు గోపాల్, మహిపాల్ సింగ్, ఐలయ్య, రవి, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# సిరికొండలో ప్రజావాణి ప్రారంభం తొలి రోజే 9 వినతులు



సిరికొండ, ఆగస్టు 17 (జనం సాక్షి): మండల ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు సిరికొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపై మండల ప్రజలు చిన్నచిన్న సమస్యలు, వివిధ శాఖలకు సంబంధించిన అర్జీల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు.ప్రజావాణి ప్రారంభమైన తొలి రోజే మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 9 వినతులు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు 6, హౌసింగ్ శాఖకు 2, పంచాయతీ శాఖకు 1 దరఖాస్తు అందింది. కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మండల ప్రజలందరూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# కామారెడ్డి జిల్లా హమాలీ సంఘం కార్మికులు సీఐటీయూలో చేరిక



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లా హమాలీ సంఘానికి చెందిన 25 మంది కార్మికులు సీఐటీయూలో చేరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కందారపు రాజనర్సు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులు సీఐటీయూ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కందారపు రాజనర్సు మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించి, వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, స్థలం లేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని, యజమానుల నుంచి వారికి లభించాల్సిన కూలీ రేట్లను పెంచాలని సూచించారు.రెక్కాడితే గానీ డొక్కాడని హమాలీ కార్మికులు వ్యవసాయ రంగానికి కీలకంగా సేవలందిస్తున్నారని అన్నారు. గ్రామాలకు యూరియా, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు తదితర సామగ్రిని తరలించడంలో హమాలీల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వీరిలో అధిక సంఖ్యలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్మికులు ఉన్నారని తెలిపారు .ప్రమాదవశాత్తు మరణించే హమాలీ కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కందారపు రాజనర్సు విజ్ఞప్తి చేశారు. సీఐటీయూలో చేరిన వారిలో ఏ. వెంకట్, ఎం. రాజేష్, ఏ. సుధాకర్, ఆర్.కే. స్వామి, కుమార్, చంద్రయ్య, రాములు, సాగర్, ప్రసాద్, సురేష్, శేఖర్, రాజు, ప్రకాష్, శ్రీను, స్వామి, అబ్బాస్, రాకేష్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం నిలిపివేసిన ప్రజా సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి



రాయికల్ ఆగస్టు17 (జనం సాక్షి ):రాష్ట్ర బి. ఆర్. యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణుల నిరసన కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అప్పటి ముఖ్యమంత్రి, కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును ఖండిస్తూ మరియు ఆర్థులైన వృధులకు , బీడి కార్మికులకు ఆసరా పింఛన్ లో అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జగిత్యాల వెళ్లె రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.... ప్రభుత్వం నిలిపివేసిన ప్రజా సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి, రైతు భీమా ప్రీమియంను వెంటనే చెల్లించాలని,రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలి మరియు విద్యార్థులకు నిలిపివేసిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది. లేనియెడల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపిడిఓ ఆఫీస్ నందు ప్రజావాణి దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి , కౌన్సిలర్లు రాకేష్ నాయక్ , సర్పంచ్ గుమ్మడి సంతోష్,ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి , మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, నాగరాజు, గంగాధర్, ఎనుగంటి రవి, సుధీర్ రెడ్డి,కన్నక మహేందర్,అత్తినేని గంగారెడ్డి, చాంద్ పాషా,దివాకర్ రెడ్డి,ప్రశాంత్ రావు, రాజేందర్ గౌడ్, కోసరి మహేష్, మురళి, రమాపతిరావు, రాజేశ్వర్రావు,రోట్టె శ్రీను, శివనీతి గంగారెడ్డి,సోహైల్, సుతారి తిరుపతి, నరేష్, నవీన్, షాకీర్, గంగమల్లయ్య, సత్యనారాయణ,అనుమల్ల మహేష్, రాంప్రసాద్, జానా గంగాధర్, మహేందర్ యాదవ్, కట్కం సాయి,రాజేష్, కొమ్ముల గంగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జలపతిరెడ్డి, రమణారెడ్డి, నరేష్ గౌడ్ , చంద్రయ్య, రాంచంద్రరావు, తిరుపతిరెడ్డి, చిలక శ్రీను, పురుషోత్తం,నాగుల మహేష్, పడాల సత్యం, మధు, రాజు, దారవత్ శ్రీను, సత్యంగౌడ్, లక్ష్మారెడ్డి, మంగిలాల్, బుజ్జక్క, అదిత్య, నర్సింహారెడ్డి,శేఖర్, అస్లాం, సాగర్ మరియు పెద్ద సంఖ్యలో బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు

# మండల స్థాయి ప్రజావాణి కి హాజరైన అధికారులు

రుద్రంగి, ఆగస్టు 17 (జనం సాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇంతకుముందు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించబడిందని నేటి నుండి ఎంపీడీవో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలు తమ వినతులను ప్రతి సోమవారం 10:00 గంటల నుండి 1:00 గంట వరకు సమర్పించాలని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా అన్ని శాఖల అధికారులు పనిచేయడమే లక్ష్యంగా ప్రజావాణి ని నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎస్సై



మోతీరామ్,ఎంపిఓ రాజేశ్వర్, ఎంఈఓ రామకృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ మమత,ఏఈఓ జ్యోతి,తో పాటు వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఏఐ డిజిటల్ లెర్నింగ్ పై డిగ్రీ విద్యార్థుల పాఠాలు

**చొప్పదండి, ఆగస్టు 17( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 'అన్న అక్క మెంటార్షిప్ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ మాడల్ పాఠశాలలో ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాలకు చెందిన బి.ఎ.ఐదవ సెమిస్టర్ విద్యార్థులు పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ తెలంగాన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ప్రార ంభిం చా రు. ఈ సందర్భంగా ఎస్సారార్ ప్రభుత్వ అటనా మస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృ ష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమము ప్రభుత్వ పాఠశా ల విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ నందు నైపుణ్యాలను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం అని, ఎస్ ఆర్ ఆర్ కళాశాలకు చెందిన ఐదవ సెమిస్టర్ విద్యార్థులు తాము నేర్చుకుంటూ , పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు డిజిటల్ లెర్నింగ్ పై మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. అన్న అక్క మెంటార్షిప్ జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , కోడింగ్, పైతాన్ లాంగ్వేజ్, డిజిటల్ లర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ వంటి అంశాలపై మార్గదర్శనం చేస్తున్నారని, దీనిని పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఏఐ అప్లికేషన్స్ రూపొందించే స్థాయికి ఎదగాలని కోరారు. కళాశాల హానర్నోడల్ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమము సెప్టెంబర్ 30వ తేదీ వరకు15 రోజుల పాటు ప్రతి రోజు 2 గంటలు మొత్తం 30 గంటలు బోధించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి నితిన్, టి రాజయ్య , ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, కళాశాల నోడల్ అధికారులు మధు రాజేష్ ,డాక్టర్ ఎం మల్లారెడ్డి ,ఎం ఆంజనేయులు, గుర్రం రాజేందర్, పి.ఎం.ఎస్. హెచ్.ఆర్.ఐ. తెలంగాణ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ హర్ జ్యోతికౌర్, డా . వి . రాజేశం హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**సిరికొండ, ఆగస్టు 17 (జనం సాక్షి):** సిరికొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద సోమవారం నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి నాగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా సామగ్రిని తీసుకువచ్చి నాగదేవతకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నాగమ్మను ప్రార్థించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఉదయం నుంచే భక్తుల రాకతో పెద్దమ్మ గుడి వద్ద సందడి నెలకొంది. పూజల అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగుల పంచమి పండుగ ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమైనదని, ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటామని మహిళలు తెలిపారు. నాగదేవతను పూజించడం వల్ల కుటుంబానికి మంచి జరుగుతుందని భక్తులు విశ్వసించారు. సిరికొండ మండలంలోని సిరికొండ, చిన్న వాల్గొట్, పెద్ద వాల్గొట్, తాళ్ల రామడుగు , గడ్కోల్, తుంపల్లి, కొండూరు, న్యావనంది, రావుట్ల, మైలారం తదితర గ్రామాల్లోనూ నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని నాగదేవత ఆలయాలు, పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. భక్తుల రాకతో ఆలయాలు, పూజా ప్రదేశాలు సందడిగా మారాయి. చిన్నారులు, యువతులు సైతం వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలవ్యాప్తంగా నాగుల పంచమి సందర్భంగా భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి.



# ప్రజావాణికి స్పందన కరువు




**ముత్తారం, ఆగస్టు 17 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది.సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే స్వీకరించారు. ప్రజల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో కార్యక్రమం వెలవెలబోయింది.స్వీకరించిన దరఖాస్తుల్లో ఒకటి భూ సమస్యకు సంబంధించినది కాగా,ఆ వినతి పత్రాన్ని తహశీల్దార్ మధుసూదన్‌కు అందజే శారు.సమస్యను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఇదిలా ఉండగా, ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడం గమనార్హం. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను వివరించేందుకు వచ్చిన ప్రజలకు సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో అసౌకర్యం ఎదురైంది. ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిప్రసాద్,ఏ ఎస్సై తిరుపతి రెడ్డి, ఎంపీవో పవన్, ఏపివో దయమని,ఎపిఎమ్ స్వరూప, వెటర్నరీ అసిస్టెంట్ రేఖ, ఐ సి డి సి సూపర్వైజర్, తో పాటు వివిధ శాఖల ఏఈ తదితరులు పాల్గొన్నారు.



## నాగుల పంచమి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17( జనం సాక్షి)**నాగుల పంచమి సందర్భంగా కామారెడ్డి పట్టణ ప్రజలందరికీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద ఉన్న పుట్టకు పూజలు నిర్వహించి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతిని, సమస్త జీవకోటిని పూజించే భారతీయ సంప్రదాయంలో నాగుల పంచమికి ఎంతో విశిష్టత ఉందన్నారు. నాగదేవత కరుణాకటాక్షాలు, ఆశీస్సులు కామారెడ్డి మున్సిపాలిటీ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ప్రతి ఇంటా లక్ష్మీదేవి కటాక్షం వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి, సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, చిట్యాల రమేష్, మంత్రి బాలనర్సింలు, కనకంటి రమేష్, బట్టు నర్సింలు, కాకర్ల ఆశయ్య, కాకర్ల రాజు, నరేష్‌తో పాటు స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడ్‌లో చెడిపోయిన కల్వర్టుల తొలగింపు



**ముత్తారం, ఆగస్టు 17 (జనంసాక్షి):**ముత్తారం మండలం ఓడేడ్ గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్,బీసీ కాలనీ కమాన్ వద్ద, అలాగే ఎస్టీ కాలనీలోని నాగులమ్మ గుడి వద్ద చెడిపోయిన చిన్న కల్వర్టులతో ప్రమాదం పొంచి ఉండటంతో గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు.సర్పంచ్ పోతుపెద్ది కవిత-కిషన్ రెడ్డి స్పందించి జేసీబీ సహాయంతో శిథిలావస్థకు చేరిన కల్వర్టులను తొలగించారు. అలాగే దెబ్బతిన్న పైపులను తొలగించి సమస్యకు పరిష్కారం చూపారు.దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు,ప్రమాదాల ముప్పు తప్పిందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు రమేష్, దామోదర్ గౌడ్, కారోబార్ ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది రవీందర్, సారయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బంజపల్లిలో ఓటర్ జాబితా ప్రచురణ



**నిజాంసాగర్: ఆగస్టు 17(జనం సాక్షి )** నిజాంసాగర్: ఆగస్టు 17నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పీఎస్ నంబర్లు 249, 250లో సోమవారం ఓటర్ జాబితా ప్రచురణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్లకు సంబంధించిన తాజా జాబితాను ప్రచురించి, అందులో నమోదైన వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ సాయిలుతో పాటు బీఎల్ఏలు నెల్లి కృష్ణమూర్తి, అబ్దుల్ సమద్, గాండ్ల రమేష్, జమిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితాలోని పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను పరిశీలిస్తూ అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదయ్యాయా లేదా అనే అంశాలను పరిశీలించారు.ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ముందుగా ఓటర్ జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. అలాగే పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సవరణలు చేసుకోవాలని తెలిపారు.ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా చూడటం, జాబితాలోని వివరాలు సక్రమంగా ఉండేలా పరిశీలించడం ఎన్నికల ప్రక్రియలో కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థులు ఓటర్ జాబితాను పరిశీలించి తమ వివరాలపై అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు కోరారు.

## కేజీబీవీ జెడ్పీహెచ్ఎస్‌లో ఏఐ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు






**గంగాధర ఆగస్టు17(జనంసాక్షి):** రామడుగు మండలంలోని కేజీబీవీ, గట్టుభూత్కూర్ లోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన అన్న అక్క మెంటార్షిప్' కార్యక్రమంలో భాగంగా ఎస్ ఆర్ఆర్ ప్రభుత్వ అటాన మస్ కళాశాల విద్యా ర్థులు పాఠశాల విద్యా ర్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై 15 రోజుల పాటు 30 గంటల శిక్షణ అందించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, కోడింగ్, పైథాన్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డునో బోర్డు ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆచరణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. వేముల అఖిల, తోట గణేశ్వరి బృందాల ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం పూర్తయింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, కామర్స్ విభాగ నోడల్ అధికారి డాక్టర్ ఎం. మల్లారెడ్డి తదితరులు విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించడం అభినందనీయమని కేజీబీవీ ప్రత్యేక అధికారి కవిత, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా



**చొప్పదండి, ఆగస్టు 17( జనం సాక్షి):**కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రను నిరసిస్తూ చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యంలో సోమవారం చొప్పదండి తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. తక్షణమే హైకోర్టులో కౌంటర్ పిటిషన్ వేసి ఈ రెండు పథకాలను యధావిధిగా కొనసాగించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, సీనియర్ నాయకులు మాచర్ల వినయ్ కుమార్, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, నాలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, లోక రాజేశ్వర్ రెడ్డి కొత్తూరి నరేష్, వెల్మ నాగిరెడ్డి భూమయ్యగాండ్ల లక్ష్మణ్, మారం యువరాజ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, ఎండి అజ్జు, ఎండి జహీర్, పెద్దెల్లి అనిల్, శ్రీకాంత్, వడ్ల కొండ శ్రీనివాస్, బైరి కనుకయ్య, నితీష్ ,సుద్దాల శ్రీనివాస్ ,శోభన్ బాబు పలువురు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల గ్రామ కమిటీలు ఎన్నిక



**రుద్రంగి, ఆగస్టు 17 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల,గ్రామ కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీలను ప్రకటించారు.రుద్రంగి మండల బీఎస్పీ అధ్యక్షుడిగా దయ్యాల ఉదయ్, ఉపాధ్యక్షుడిగా ఏనుగుందుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా పోసు తిరుపతి, కోశాధికారిగా కట్కూరి వినోద్, సలహాదారుడిగా కాదాసు అనిల్ ను నియమించారు.అదేవిధంగా రుద్రంగి గ్రామ బీఎస్పీ కమిటీ అధ్యక్షుడిగా నల్ల నవదీప్, ఉపాధ్యక్షుడిగా తర్రే గణేష్, ప్రధాన కార్యదర్శిగా లింగాల రవీందర్, కోశాధికారిగా లింగంపల్లి సుదర్శన్ ను నియమించారు.ఈ సందర్భంగా బీఎస్పీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన మండల, గ్రామ కమిటీలు ఈరోజు నుంచి పార్టీ కార్యక్రమాలను మరింత చురుగ్గా నిర్వహించేందుకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు కట్కూరి శంకర్, మహేందర్, పోసు తిరుపతి, గసికంటి సురేష్, కట్కూరి అనోక్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన మండల, గ్రామ కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత ప్రచారం చేయాలి







**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 17 (జనం సాక్షి);**ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎయిడ్స్ నియంత్రణపై నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్,రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ,డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్,వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టోల్ ఫ్రీ నంబర్ 1097,క్యూ ఆర్ కోడ్ తో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ర్యాలీ ఐడీఓసీ నుంచి మొదలై సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్,అంబేద్కర్ చౌరస్తా,గాంధీ చౌక్ మీదుగా మానేరు వంతెన వరకు చేరుకొని,తిరిగి ఐడీఓసీకి చేరుకొని ముగించారు.ఈ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 12వ తేదీన మొదలు కాగా,ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు వైద్యం, మందులు,కౌన్సెలింగ్ పై వివరించాలని తెలిపారు .పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు .యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు ,పోటీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు,జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్,జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడిన ప్రతీ కాంగ్రెస్‌ను కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు(జనంసాక్షి):** కష్టపడిన ప్రతి కాంగ్రెస్‌ను కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. రామడుగు మండలం గోపాల్రావుపేటలోని శుభం గార్డెన్స్‌లో రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్, పాలకవర్గ ఆశీర్వాద సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం రైతుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ వారిలో విశ్వాసం పెంపొందించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సింగిల్ విండో ద్వారా రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట రుణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై నూతన కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలని, తద్వారా ఈ సొసైటీ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి చర్యలు



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుంచి సమస్యలు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, ఆయా శాఖల పరిధిలోని సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని పరిశీలించి, సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..

### - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి : బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్,సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై పారదర్శకంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి,నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పీజీఏస్ఏఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా సుతారి లక్ష్మన్‌బాబు..



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రియాంకగాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (పీజీఏస్ఏఐ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా సుతారి లక్ష్మన్‌బాబు నియమితులయ్యారు. ప్రియాంకగాంధీ సంఘటన్ ఆల్ ఇండియా(పీజీఏస్ఏఐ)రాష్ట్ర అధ్యక్షులు అరుముల్ల యమునారెడ్డి, జాతీయ అధ్యక్షులు కమైల్ జిత్‌సింగ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రియాంకగాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (పీజీఏస్ఏ) అధ్యక్షులు సుతారి లక్ష్మన్‌బాబు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా అధ్యక్షులుగా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు అరుముల్ల యమునారెడ్డి ,జాతీయ అధ్యక్షులు కమైల్ జిత్‌సింగ్,పీజీఏస్ఏఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందేల్లి ప్రకాష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా బలోపేతానికి కృషి కృషి చేస్తూ..భారత దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అని,అనేక మంది మహానీయులు అనేక మంది త్యాగాల ఫలితం దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ,అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రిగా,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రెండవసారి రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా బలంగా పనిచేస్తుందన్నారు.

## కార్మికుల డిమాండ్లను పరిష్కరించడంలో.. ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలి..

### - బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్..



**గోదావరిఖని, జనంసాక్షి :** కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కనీస వేతనాల పెంపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.ఈ సందర్భంగా బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి జీ.రామ్మోహన్ మరియు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు గౌరవం,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత కోసం బీఎంఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు.ఈఐఎస్ వేతన పరిమితిని రూ.21 వేల నుంచి రూ.42 వేలకు పెంచాలని, కనీస ఈపీఎఫ్ పెన్షన్‌ను రూ.1,000 నుంచి రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ వేతన పరిమితులను రూ.15 వేల నుంచి రూ.30 వేలకు పెంచాలని కోరారు.బోనస్ వేతన పరిమితిని రూ.7 వేల నుంచి రూ.18 వేలకు, బోనస్ అర్హత వేతన పరిమితిని రూ.21వేల నుంచి రూ.42 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితర పథకాల్లో పనిచేస్తున్న పథకం కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నిబంధనలను తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీఎంఎస్ జిల్లా కార్యదర్శి సాయివేన సతీష్,జిల్లా అధ్యక్షుడు బొమ్మనవీణ చంద్రమౌళి, జిల్లా నాయకులు చల్ల సత్యనారాయణరెడ్డి, మీనుగు సంతోష్, బండారి శ్యాంసుందర్, పి.వేణుగోపాలరావు, సాగర్‌రాజు,పురుషోత్తం,ఆవుల సతీష్, యాదగిరి సత్తయ్య, వై. సారంగపాణి, ఆకుల హరిణ్,దాసరి శ్రీనివాస్, కర్రావుల మహేష్, ఏముల సత్యనారాయణ, గాజుల వెంకటస్వామి, మేడ రామ్మూర్తి, వంశీకృష్ణ తదితర బీఎంఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## 24 కోట్ల 18 లక్షల ప్రభుత్వ ధాన్యాన్ని మాయం

### - వివరాలను వెల్లడించిన డిసిపి భూక్య రామ్ రెడ్డి

**సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) :** మండలంలో అధికంగా వెలసిన రైస్ మిల్లర్ల అవినీతి బాగోతం అధికారుల ఫిర్యాదుతో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయల దుర్వినియోగం పాల్పడ్డ మిల్లర్ల నిజ స్వరూపం తేటతెల్లమవుతుంది. గతంలో ఓ రైస్ మిల్లర్ కోట్లాది రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని కాజేసి జైలు జీవితం అనుభవిస్తుంటే తాజాగా మరో రైస్ మిల్లర్ అక్రమం వెలుగులోకి వచ్చింది. సోమవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలో గల ఓ మిల్ కు 2023, 24 సంవత్సరంలో కష్టం మిల్లింగ్ కు ప్రభుత్వం ధాన్యం 10, 015, 636 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అప్పగించామని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ పెద్దపల్లి జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. కానీ మిల్లర్ ప్రభుత్వానికి అందించాల్సిన 6,6 62. 880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందించాల్సి ఉండగా మిల్లర్ 1, 577.2 89 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందించారని వివరించారు. నగదు రూపంలో 64. 872 మెట్రిక్ టన్నుల పరిమాణంలో స్వీకరించారని తెలిపారు. బకాయి 5,020, 719 మెట్రిక్ టన్నులు ఉందని దుర్వినియోగం అయిన ధాన్యం 7,4 93. 610 మెట్రిక్ టన్ను లని దాని విలువ 24 కోట్ల 18 లక్షల 59 వేల70 రూపాయలు ఉంటుందని వివరించారు.ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం అప్పగించి, దానికి అనుగుణంగా సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా, ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా దారి మళ్లించిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, ఇద్దరు నిందితులను సోమవారం ఉదయం 10:00 గంటలకు అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితులు ఏ వన్ తో పాటు ఏ టు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. కేసు చేదించేందుకు ఏసిపి కృష్ణ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్ర కుమార్ లు విశేషంగా కృషి చేశారని వారికి రివార్డులు అందించడంలో తెలిపారు ప్రభుత్వం తరఫున రివార్డులు వచ్చేలా రికమండు చేసినట్లు వివరించారు. సమాజంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కు పిండి వసూళ్లు..

- **పెన్షన్‌ల పేర ప్రజాప్రతినిధుల చేతివాటం..**
- **ఒక్కొక్కరి దగ్గర రూ.5 నుంచి 20 వేల వరకు డిమాండ్..**
- **ఆన్‌లైన్ చేయడానికంటూ నమ్మబలికే యత్నం..**
- **ఇదెక్కడి తిరకాసురో బాబూ అంటూ అసహనం..**

**(జనంసాక్షి-గోదావరిఖని):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కొత్తవారికి పెన్షన్ పథకం అర్హులకు అందకుండా..కొందరు ప్రజాప్రతినిధుల స్వార్థం అడ్డు వస్తోంది.'ఆన్‌లైన్ చేస్తాం, పెన్షన్ మంజూరు చేయిస్తాం'అనే పేరుతో వితంతువులు,ఒంటరి మహిళలు, వికలాంగులు, వివిధ రకాల దరఖాస్తుదారుల దగ్గర ముక్కుపిండి వసూళ్లకు పాల్పడుతున్నారనే తీవ్ర ఆరోపణలు రామగుండం కార్పొరేషన్ పరిధిలో కలకలం రేపుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం వితంతువులు,ఒంటరి మహిళలు, వికలాంగులు,ఇతర అర్హులైన వర్గాల నుంచి పెన్షన్ దరఖాస్తులను ఆహ్వానించింది.ఈనెల 31వ తేదీని తుది గడువుగా విధించింది. ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు కార్పొరేటర్లు, వారి సతీమణులు, అనుచరులు రంగంలోకి దిగారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుదారుల జాబితాను మున్సిపల్ కార్యాలయం నుంచి సంపాదించిన ఈ నేతలు,వారి ఫోన్ నంబర్లకు నేరుగా కాల్స్ చేస్తున్నారు.'మీ ఫైల్ మా దగ్గర ఉంది.ఆన్‌లైన్ చేయాలంటే డబ్బులు కావాలి' అంటూ బేరం ఆడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో లబ్ధిదారుడి దగ్గర నుంచి రూ.5వేల నుంచి 20వేల వరకు డిమాండ్ చేస్తున్నారని దరఖాస్తుదారులు బాహాటంగా చెబుతున్నారు.అయితే పరిస్థితిని బట్టి కూడా ఈ రేటు మారుతోంది.'డబ్బు ఇవ్వకుంటే లిస్టులో పేరు ఉండదు,పెన్షన్ రాదు'అని భయపెడుతున్నారని తెలిసింది.ఇదిలావుండగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వారంతా పేద కుటుంబాలకు చెందినవారే. 'ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే పథకానికి కూడా లంచమా? ఇదెక్కడి తిరకాసు'రో బాబూ అంటూ వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదు చేస్తే ఇంకా ఇబ్బంది పెడతారనే భయంతో చాలామంది బయటకు రావడం లేదు.కొందరు అప్పులు చేసైనా డబ్బు ఇవ్వడానికి సిద్ధమవు తున్నారని స్థానికులు చెబుతున్నారు.దీంతో లబ్ధిదారుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది.ఈ అంశంపై సంబంధిత అధికారులు వేరే విధంగా చెబుతున్నారు. "పెన్షన్ దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్. దీనికి ప్రభుత్వం ఎలాంటి ఫీజు వసూలు చేయడం లేదు. ఎవరైనా డబ్బు అడిగితే వెంటనే మాకు ఫిర్యాదు చేయాలి'అని స్పష్టం చేశారు.కాగా ఫిర్యాదు చేసేందుకు లబ్ధిదారులు ముందుకు రాకపోవడంతో చర్యలు తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై వివిధ ప్రజా సంఘాలు,సామాజిక కార్యకర్తలు తీవ్రంగా మండిపడుతున్నారు. 'పేదల నోటికాడి కూడు లాగేస్తున్నారు.ప్రభుత్వ పథకాలను వ్యాపారం చేస్తున్నారు'అని ఆరోపిస్తున్నారు.వెంటనే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని దోషులపై కఠిన చర్యలు

# ప్రభుత్వ దవాఖాన భవన నిర్మాణ పనులు తుది దశకు



**రుద్రంగి, ఆగస్టు 17 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన అభివృద్ధి పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. పనుల పురోగతిని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాసరెడ్డి, తర్రె లింగం తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మిగిలిన 10 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేసి దవాఖానను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ రాకేష్‌కు సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని కోరారు .కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓడేడ్‌లో నాగ పంచమి వేడుకలు



**ముత్తారం ఆగస్టు 17(జనంసాక్షి)**ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఉన్న నాగులమ్మ దేవాలయం వద్ద నాగ పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్టల వద్ద పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. నాగ పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగులమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు,ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## కాటేపల్లిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో సోమవారం నాగుల చవితి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముత్యాల పోచమ్మ, శివాలయం, హనుమాన్ ఆలయాలతో పాటు పుట్టకు ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం సమర్పించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి చేరుకోవడంతో జన సందోహం నెలకొంది. తదనంతరం ఇంటి గడపలకు పూజలు చేసి కుటుంబ సభ్యులతో కలిసి ప్రసాదం స్వీకరించారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకాలను నిర్వీర్యం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నది



**ముస్తాబాద్ ఆగస్టు 17 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలనేటువంటి కుట్ర చేస్తున్నదన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ప్రస్తుతానికైతే నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ. ఈ విషయమై హైకోర్టులో పిటిషన్ దాఖలైనప్పుడే ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రిన్సిపల్ సెక్రెటరీ గారిని, లా సెక్రటరీ గారిని పిలుచుకొని ఆ పిటిషన్ పై ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించకుండా ఈ పథకాలు నిర్వీర్యం చేయాలనే కుట్ర చేసిందని దీనివెనక రేవంత్ రెడ్డి హస్తం ఉందని వారు అన్నారు.కేసీఆర్ పెట్టిన ఒక చరిత్రాత్మకమైన స్కీంలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లని, ఈ పథకాల వెనుక కేసీఆర్ ఒక లోతైన విశ్లేషణ చేసి పెట్టారని, ఉద్యమ సమయంలో గ్రామాల్లో తిరుగుతున్నటువంటి సందర్భంలో నిరుపేద గిరిజన, ఎస్సి, బిసి పేద ఆడబిడ్డల పెళ్లి చేయడానికి పడుతున్నటువంటి అవస్థలను కల్లారాచూసి, అలాగే గిరిజన ప్రాంతాల్లో చిన్నపిల్లలకు వివాహాలు చేయడాన్ని గమనించి ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉంటూనే, బాల్యవివాహాలు అరికట్టాలనే ఆలోచనలతో మొదలు పెట్టిన పథకం ఇదని అన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 13 లక్షల పేద కుటుంబాలు లబ్ధి పొందాయని, ఇలాంటి మంచి పథకాన్ని ఆపాలని జరుగుతున్నటువంటి కుట్ర చూస్తే బాదేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టి పథకం నిర్వీర్యం కాకుండా చూడాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పెద్ద మొత్తంలో ఉద్యమిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎండి. నవాజ్, పట్టణ యూత్ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, కోడె శ్రీను, పల్లె సత్యం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ నిరంజన్ రెడ్డికి అభినందనల వెల్లువ



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి)** :కరీంనగర్ సీఐ అనుముల నిరంజన్ రెడ్డి కి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. నక్సల్స్ కార్యకలాపాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడిలో విశేష కృషి చేసిన ఆయన ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్ అందుకున్న నేపథ్యంలో ఆయనను పలువురు అభినందించారు. కంగ్రాట్స్ : సీపీ గౌష్ ఆలంసోమవారం రోజు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ధైర్య సహాసాలు ప్రదర్శించిన, సీఐ నిరంజన్ రెడ్డి అందించిన సేవలు ఆదర్శప్రాయమన్నారు. ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవడం కరీంనగర్ కమిషనరేట్ కే గర్వకారణమని తెలిపారు. పోలీస్ విభాగంలో శ్రమించి పని చేసిన వారికి గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందన్నారు. సమాజ హితం కోసం పని చేసిన ఇలాంటి అరుదైన మెడల్స్ కు ఎంపిక కావాలని సీపీ పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డికి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఐపీఎం అందుకున్న సీఐని ఘనంగా సత్కరించారు. ఐపీఎం అందుకున్న తర్వాత తొలిసారి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న నిరంజన్ రెడ్డికి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అత్యంత అరుదైన మెడల్ అందుకోవడం ఆనందంగా ఉందని, నిరంజన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉందని పోలీస్ స్టేషన్ సిబ్బంది అభిప్రాయపడ్డారు.



# విద్యారణ్యపురి బాలాజీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు వేగంగా శ్రీకారం చుడుతున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరపాలక సంస్థ 3వ డివిజన్ విద్యారణ్యపురిలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. కాలనీల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం 23వ డివిజన్ బాలాజీనగర్ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగర అభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, 3వ డివిజన్ కార్పొరేటర్ సాదినేని లావణ్య మునిందర్, 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, మున్సిపల్ అధికారులు, నాయకులు, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద కొడప్గల్ ప్రజావాణికి 5 ఆర్జీలు



**పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణికి 5 ఆర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాటేపల్లి తండాలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని, వడ్లం రూట్‌లో బస్సు సౌకర్యం కల్పించాలని, బేగంపూర్ లో మద్యం విక్రయంపై చర్యలు తీసుకోవాలని, పెద్ద కొడప్గల్‌లో ఇందిరమ్మ ఇళ్లు సమస్యపై, బాబుల్ గావ్‌లో సదరం దుర్వినియోగంపై ఫిర్యాదులు వచ్చాయి. సమస్యలను ఆయా శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ రాజశేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంఈఓ ప్రవీణ్ కుమార్, ఎంఏఓ కిషన్, విద్యుత్ శాఖ మండల అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాచప్ప, హౌసింగ్ ఏఈ జ్యోతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చలిగంటి నాగదేవత కు పాలాభిషేకం



**బాల్కొండ న్యూస్. 17 ఆగస్టు (జనం సాక్షి** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో సుప్రసిద్ధ దేవస్థానం అయినటువంటి చలిగంట రాజనర్సయ్య వద్ద నేడు నాగపంచమి పురస్కరించుకొని అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు 1960 సంవత్సరంలో దివ్య మహా పురుషుడైనటువంటి చలిగంటి రాజనర్సయ్య మహారాజు గారు అచట నింబరుక్షాన్ని స్థాపించడం జరిగింది. ఆ వృక్షం కిందికి ఎవరైనా విష ప్రయోగంతో విషం కుట్టినటువంటి వారు విచ్చేస్తే వారి యొక్క విష ప్రయోగం పూర్తిగా నయం అవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం మరి ప్రతి నాగపంచమికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు గంగాజలంతో అర్చన అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అనంతరం అన్న సత్రం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు

## కిషన్ నగర్ లో నాగుల పంచమి వేడుకలు



**కిషన్ నగర్ లో 17 ఆగస్టు ( జనం సాక్షి)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలో నీ కిషన్ నగర్ లో నాగుల పంచమి పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని సోమవారం ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించిన భక్తులు పుట్టలకు పాలు పోసి నాగదేవతకు భక్తిపూర్వకంగా నమస్కరించారు.

# ఖర్గేను అవమానించడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతల నిరసన




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17, (జనం సాక్షి)**ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను అవమానించేలా కుల వివక్షను ప్రదర్శించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాలతో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు భూమని బాలరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరా చౌక్ వద్ద ధర్నా చేపట్టి, ఖర్గేను అవమానించేలా జరిగిన ఘటనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. రాజ్యాంగం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను పరిరక్షించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను అవమానించేలా జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సమాన హక్కులు కల్పించాలన్నదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని నాయకులు స్పష్టం చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి, గోనె శ్రీనివాస్, రాజా గౌడ్, కళ్లెం సత్యం, సాయిలు, కిరణ్, అజ్మత్, దీపక్, లక్కపతిని గంగాధర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాంసాగర్‌లో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమం



**నిజాంసాగర్, ఆగస్టు 17: (జనం సాక్షి),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో సోమవారం ప్రారంభించారు. మండల ప్రజలకు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ సాయి భుజంగరావు, ఎంపీడీవో శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు వినతిపత్రాల రూపంలో అందజేశారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్, విద్యుత్, గ్రామపంచాయతీ, ఉపాధి హామీ, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# విదేశీ కలుపు జాతి మొక్కల నిర్మూలనపై అవగాహన




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17( జనం సాక్షి )** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించి నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆక్రమణ జాతి కలుపు మొక్కల గుర్తింపు, నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్ వై గిరి, అసిస్టెంట్ కలెక్టర్ రవి తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆక్రమణ జాతి కలుపు మొక్కలను అధికారులు, సిబ్బంది గుర్తించి తొలగించారు. ఆక్రమణ జాతి మొక్కల వ్యాప్తిని అరికట్టాలనే సంకల్పానికి ప్రతీకగా ఈకో ఫాన్ సొసైటీ రూపొందించిన 'థంబ్స్ డౌన్' సంకేతాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆక్రమణ జాతి కలుపు మొక్కలు పంటల ఉత్పాదకతను తగ్గించడంతో పాటు స్థానిక వృక్షజాతుల పెరుగుదలను అడ్డుకుంటాయని, జీవ వైవిధ్యానికి హాని కలిగిస్తాయని తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాల్లో వీటి వ్యాప్తిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి శాఖ అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. .ఈకో ఫాన్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్ తెలంగాణలో సాధారణంగా కనిపించే ప్రధాన ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించే విధానాన్ని వివరించారు. ప్రతి శాఖ తమ కార్యాలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆక్రమణ జాతి కలుపు మొక్కల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించారు.

# ప్రజావాణి ప్రజల సమస్యల పరిష్కారానికి వారధి



**హొజురుశంకరపట్నం, ఆగస్టు 17 (జనంసాక్షి):** ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో అధికారులను కలిసి దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వాటిని పరిష్కరించే విధంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో అనిత తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలకు వాటిని పంపించి సత్వర చర్యలు తీసుకునేలా సమన్వయం చేస్తామని అధికారులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చే ప్రజలు తమ సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో దరఖాస్తులు సమర్పించాలని, అవసరమైన పత్రాలను జతచేయాలని అధికారులు సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ కే. సురేఖ, ఎస్సై కే. శేఖర్, ఎంపీఓ ప్రభాకర్, మండల వైద్యాధికారి డాక్టర్ గొట్టె శ్రావణ్, ఇన్‌చార్జి ఎంఈఓ మంత్రి లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**చిగురుమామిడి ఆగస్టు 17 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని ఎంపీడీవో రామ్మోహన్ చారి సోమవారం ప్రారంభించారు. మండలంలోని ప్రజావాణికి మొత్తం దరఖాస్తులు 27వచ్చాయని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజలకు చేరువలో మండల కేంద్రంలోని 17గ్రామాల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏమైనా సమస్యలు ఉన్న మండలంలోని ప్రజలు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాంబండ క్షేత్రంలో వైభవంగా నాగుల పంచమి వేడుకలు





**చిగురుమామిడి ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన,కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీస్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం భక్తిశ్రద్ధలతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర పరిధిలోని సంతాన నాగదేవి ఆలయంలో పీఠాధిపతి పూజ్య గురు హుమేష్ స్వామిజీ ఆధ్వర్యంలో వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి వారికి శాస్త్రోక్తంగా దివ్య అభిషేక పూజా కార్యక్రమాలు జరిగాయి. నాగుల పంచమి సందర్భంగా సంతాన నాగదేవి ఆలయ ప్రాంగణం భక్తుల శివనామస్మరణతో,ఆధ్యాత్మిక నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగేంద్రుని పుట్టలో పాలు పోయడానికి మహిళలు తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో తరలివచ్చారు. పుట్టల వద్ద దీపాలు వెలిగించి, పాలు, చలిమిడి, వడపప్పు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో చిగురుమామిడి మండల ప్రజలతోపాటు కరీంనగర్,హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్ మండలాలలోని పలు గ్రామాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చెరుకు చిన్నసమ్మయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,భక్తులురాజిరెడ్డి,తెరాలసత్యనారాయణ,పోటుమల్లారెడ్డి,తెరాలఅమర్,బొల్లబత్తినిసంతోష్,దూల్టి నరసింహారెడ్డి,నరాలరాజయ్య,తదితరులుపాల్గొన్నార

# ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



**వీణవంక ఆగస్టు17(జనం సాక్షి)** వీణవంక ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల సమ్మయ్య తన వ్యవసాయ పొలం సొంత ట్రాక్టర్ తో దున్ని ట్రాక్టర్ అక్కడే ఉంచాడు. రెండు రోజుల తరువాత వెళ్లి చూడగా తన ట్రాక్టర్ నుండి బ్యాటరీ తొలగించబడి ఉండటంతో ఈ నెల15 న స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా కొలిపాక శ్రీకాంత్ బ్యాటరీ దొంగిలించినట్లుగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఎస్సై రవికిరణ్



**కథలాపూర్ ఆగస్టు 17 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రవికిరణ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ కాల్ చేసి ఓటిపి చెప్పమని కాల్ చేస్తే రిప్లై ఇవ్వద్దు గుర్తు తెలియని వ్యక్తులు మన ఇంటి ఆవరణలోకి వచ్చి చెందల రూపకంగా ఏదైనా అడిగితే వారి వల్ల జాగ్రత్త ఉండాలని బ్యాంకు నుండి కాల్ చేస్తున్నామని చెప్పి కాల్ చేస్తే ఎలాంటి సమాధానంచెప్పవద్దు మరియు చిన్న పిల్లలకు బైకులు 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలకుబైక్ ఇవ్వవద్దని వారికి ఏదైనా ప్రమాదం జరిగితే లైసెన్స్ లేని సందర్భంలో వారి యొక్క తల్లిదండ్రుల పైన కేసులు నిర్వహించడం జరుగుతుంది. ఎలాంటి అనుమానితులు వచ్చినచో స్టేషన్లో తెలియజేయగలరు ఎస్సై రవి కిరణ్ సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూషణరావుపేట సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి కోమటి ప్రసాదు వెలుగురు శ్రీధర్ టీ.మహేష్ పి.నవీన్ బద్రీ నవీన్ తిరుపతి ప్రవీణ్ మరియు తండ్రియాల గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## పోగొట్టుకున్న మొబైల్ ను అందజేసిన ఏఎస్ఐ శ్రీనివాస్




**మల్యాల ఆగస్టు 17 (జనం సాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానానికి సోమవారం కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన ములుగు జిల్లా ఏటూరు నాగారం కు చెందిన జాడి మౌనిక ఒప్పో సెల్ఫోన్ (12 వేలరూ) గుడిలో పోగొట్టుకోగా దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీను,సెక్యూరిటీ మధు కు దొరకగా అవుట్ పోస్టులో అప్పగించగా ఏఎస్ఐ శ్రీనివాస్ పూర్తి విచారణ చేసి మౌనికకు అప్పగించారు.

# బీడీ కార్మికులు వృద్ధుల పింఛన్ల కోసం బీఆర్ఎస్ ధర్నా



**మల్లాపూర్ ఆగస్టు17 (జనం సాక్షి )**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ గారి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో బీడీ కార్మికులకు పింఛన్, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ అందించాలని, అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీడీ కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. బీడీ కార్మికులకు పింఛన్ అందించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని, అర్హులైన వృద్ధులందరికీ వృద్ధాప్య పింఛన్ అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ధర్నా కొనసాగుతున్న సమయంలో ఎంపీడీఓ అల్వాలా శ్రీకాంత్ ధర్నా ప్రదేశానికి వచ్చి బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడారు. నాయకులు తమ డిమాండ్లను ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, తమ డిమాండ్లతో కూడిన నివేదికను ఇదే రోజు జిల్లా కలెక్టర్ పంపిస్తామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. ఎంపీడీఓ హామీ మేరకు బీఆర్ఎస్ నాయకులు ధర్నాను తాత్కాలికంగా విరమించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో 15 రోజుల అనంతరం మరోసారి ధర్నా చేపడతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మల్లాపూర్ ఎంపీడీఓ అల్వాలా శ్రీకాంత్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కదుర్క నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, జిల్లా రైతు బంధు సమితి మాజీ సభ్యులు దేవా మల్లయ్య, నాయకులు శరత్ గౌడ్, లింగస్వామి, బైరి రవికుమార్ యాదవ్, ఆకుతోట రాజేష్, సర్పంచులు చిట్యాల లక్ష్మాన్, జెల్ల రాజేశ్వర్, తీట్ల లహరి రాజేష్, హైదర్, ఉప సర్పంచులు గణవేణి నందిని మల్లేష్, మద్దెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి ప్రారంభం



**కమాన్‌పూర్, ఆగస్టు 17, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలోనూ ప్రారంభించారు. ఇందులో భాగంగా కమాన్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజావాణి కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. తొలి రోజు నిర్వహించిన ప్రజావాణికి పలువురు దరఖాస్తుదారులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పింఛన్ల మంజూరు కోసం పలువురు దరఖాస్తులు సమర్పించారు. ప్రజల నుంచి దరఖాస్తులను ఎంపీఓ సౌమ్య స్వీకరించారు. అదేవిధంగా జూలపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల రాకపోకలకు సౌకర్యంగా పాఠశాల సమీపంలో ఆర్టీసీ బస్సు నిలిచేలా రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ జూలపల్లి 12వ వార్డు సభ్యుడు సొప్పరి సంతోష్‌కుమార్, 8వ వార్డు సభ్యుడు బొల్లంపల్లి సంతోష్‌కుమార్, జడ్పీహెచ్ఎస్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు దొంగరి నాగరాజు కలిసి ఎంపీఓ సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భద్రత, రాకపోకల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాల సమీపంలో బస్సు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దరఖాస్తులపై స్పందించిన ఎంపీఓ సౌమ్య, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా ప్రజావాణిలో సమర్పించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ తహసీల్దార్ వాసంతి, మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్‌కుమార్, ఎస్ఐ కొట్టే ప్రసాద్, ఏపీఎం పద్మ, వ్యవసాయ అధికారి రామకృష్ణ, వైద్యాధికారి, లైన్‌మెన్ ఓదెలు, వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు పాల్గొన్నారు

## పెద్ద ఎత్తున తరలి వెళ్లిన సుందరగిరి కరీంనగర్ డైరీ పాడి రైతులు కలెక్టరేట్ ముందు ధర్నా ర్యాలీ




**చిగురుమామిడి ఆగస్టు 17 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమారు మండలం సుందరగిరి గ్రామం నుండి కరీంనగర్ డైరీ చైర్మన్ పిట్టల తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్ డైరీ పాడి రైతులు కలెక్టరేట్ ముట్టడికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కరీంనగర్ డైరీ పేరు మీద ఉన్న భూమిని తెలంగాణ ఫెడరేషన్ పేరిట మార్చడాన్ని నిరసిస్తూ కరీంనగర్ డైరీ పాడి రైతుల కలెక్టరేట్ ముందు భారీ ర్యాలీ,ధర్నా నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న లీటర్ కు నాలుగు రూపాయల ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పాడి రైతుకు 50 శాతం సబ్సిడీపై రెండు పశువులను కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ సుందరగిరి చైర్మన్ పిట్టల తిరుపతి,డైరెక్టర్లు శ్రీ మూర్తి శ్రీనివాస్,గందే రమేష్,గందె శ్రీనివాస్ పతేమ్ రమేష్, పెసర శ్రీనివాస్ బట్టు మల్లయ్య,గండికోట చిన్న శ్రీనివాస్,ఎనగదుల శారద లక్ష్మణ్,మెడబోయిన తిరుపతి,కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,టెస్టర్ వెంకటేష్ ,గంగరాజులు, డైరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాపహరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధమైన శ్రీ పాప హరేశ్వర ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శివయ్యను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. శ్రావణమాసం ప్రతిరోజు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**మల్లాపూర్ ఆగస్టు17 (జనం సాక్షి )** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన బర్ల మల్లేశం అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందగ ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోమల్లేశం ను పరామర్శించారు మల్లేశం త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లాల రాజేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్తపెల్లి రాజారెడ్డి మాజీ సి డి సి చైర్మన్ కంది బుచ్చిరెడ్డి వార్డు సభ్యుడు ఇట్టేడి శంకర్ కొత్తపెల్లి రాజేందర్ బాలసాని లక్ష్మీనారాయణ మాజీ వార్డు సభ్యురాలు శ్రీమతి దాసరి గంగు తదితరులు పాల్గొన్నారు

## పాపన్న మహారాజ్ జయంతికి తరలిరావాలి

పెద్ద కొడప్గల్ ఆగస్టు 17 (జనంసాక్షి): శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను బహుజనులందరూ తరలి రావాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పండరి గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటలకు పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జై భవాని ట్రేడర్స్ సిమెంట్ దుకాణం వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వాయి పాపన్న మహారాజ్ బహుజనులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బహుజన రాజ్యం కోసం పోరాడి బహుజనులందరినీ ఏకతాటిపైకి తెచ్చాడని తెలిపారు. కావున బహుజనులందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విఠల్ గౌడ్, మొగులగౌడ్ ఉన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించాలి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 17, ( జనం సాక్షి)** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్‌రావు ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయలేక పథకాలపై కోర్టు కేసుల పేరుతో సమస్యలు సృష్టిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నరదాసు లక్ష్మణ్‌రావు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి పథకాలను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు నలువాల రవీందర్, యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల సరిత, అశోక్, గందె మాధవి, మహేష్, దిండిగాల మహేష్, ఎదుల్లా రాజశేఖర్, కరీంనగర్ మైనారిటీ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గంగాధర చందు, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు బొంకూరి మోహన్, జీకే యూత్ అధ్యక్షుడు మొగిలోజు వెంకట్, పొన్నం రాజు, మాజీ సుడా మెంబర్ నేతి రవి వర్మ, డివిజన్ అధ్యక్షులు ఆరే రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. మహిళా శ్రేణులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

**పింఛన్ల దరఖాస్తుకు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ప్రమాణికం**

**వృద్ధాప్య పింఛన్ మినహా అన్ని పింఛన్ల దరఖాస్తులు స్వీకరిస్తాం**

**ప్రతి పంచాయతీ హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

చేయూత పింఛన్లకు సంబంధించి ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, మెప్మా పీడీ స్వరూప రాణి మాట్లాడుతూ... ప్రస్తుతం వృద్ధాప్య పింఛన్లు తప్ప, మిగతా అన్నింటికీ (ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు తదితరులు) దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒంటరి మహిళలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో 35 ఏళ్లు, పట్టణ ప్రాంతాల్లో 40 ఏళ్లు నిండి ఉండాలన్నారు. కొత్త పింఛన్ల దరఖాస్తు కోసం ఆహార భద్రత కార్డునే ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు వివరించారు. నిబంధనలు మార్చలేదని, గతంలో ఉన్న నిబంధనలనే కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో, మండల కేంద్రంలో, మున్సిపాలిటీలో, నగరపాలికలో పింఛన్లకు సంబంధించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అనుమానాలు ఉంటే సంప్రదించాలని సూచించారు. గతంలో గ్రామసభలు, వార్డుసభలు, ప్రజా పాలన వారోత్సవాల సమయంలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, గతంలో ఏవైనా పత్రాలు సమర్పించని వారు, దరఖాస్తు చేయనివారు ఇప్పుడు ప్రభుత్వం సూచించిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులను గుర్తిస్తారని పేర్కొన్నారు.



**నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్**

**మల్యాల ఆగస్టు 17 (జనంసాక్షి)**

మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటుచేసిన చేసిన సీసీ కెమెరాలను సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,నేరాల ఛేదనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు పాత్ర మారుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పట్టణం,ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో సీసీ కెమెరాలు నిందితుని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మాదాసు రాజ్ కుమార్,ఎస్.ఐ సందీప్,గ్రామ సర్పంచ్ బోట్ల జయ,ఉప సర్పంచ్ కట్కం వినయ్,వార్డ్ సభ్యులు తిరుపతి,గణేష్, రమణ,తిరుపతి,మహిళా వార్డ్ మెంబర్లు,నాయకులు బొట్ల ప్రసాద్,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# టేకు చెట్లను నరికి దొంగలించిన గుర్తుతెలియని దుండగులు



**కథలాపూర్ ఆగస్టు 17 (జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని భూషణ్ రావు పేట గ్రామంలోనీ కొంతమంది దుండగులు శనివారం రాత్రి టేకు చెట్లు కోసివేసి దొంగతనంగా తీసుకెళ్లారు. రైతు కరుణాకర్ గత 28 సంవత్సరాల నుండి టేక్ చెట్టు తమ పట్టా భూమిలో పెంచుకోన్నారు రాత్రికి రాత్రి వచ్చి దుండగులు టేక్ చెట్లు నరికి దొంగలించారు సుమారు ఒక్కో చెట్టుకు 15000 పైన ఉంటుంది, అలా ఆరు చెట్లు నరికివేసి తీసుకువెళ్లారు. ఇలా ఇంతకుముందు అలాగే ఆరు చెట్లు నరికి వేశారు మళ్లీ ఇది రెండవసారి జరిగింది ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి పరిశీలించడం జరిగింది. మరియు కథలాపూర్ ఎస్ ఐ. రవికిరణ్ దుండగులు ఎవరు అయినా సరే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడును అని హామీ ఇవ్వడం జరిగింది. ఇంకోసారి ఇలా పునరావృతం కాకుండా చూడాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక..



**గంభీరావుపేట ఆగస్టు 17 జనంసాక్షి;**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మక్త్యా నాయక్ తండాలో సేవా గిరిజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బానోత్ గోపి నాయక్, ఉపాధ్యక్షుడిగా బానోత్ గంగారాం నాయక్, కోశాధికారిగా బాధావత్ రాజు నాయక్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బానోత్ గోపి నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులు, కుల పెద్దమనుషులకు కృతజ్ఞతలు తెలిపారు. తండా అభివృద్ధికి కృషి చేస్తానని, ముఖ్యంగా విద్య, వైద్యం రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు జగదాంబ ఆలయ నిర్మాణంలోనూ తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు హరిచంద్, మోతిరాం, శ్రీరామ్, రవీందర్, ప్రవీణ్, మహేష్, రమేష్, రవి, సురేష్, మేనీబాయి, సరస్వతి, బుజ్జి, నానికి మాణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థుల విజయకేతనం




**జమ్మికుంట,ఆగస్టు 17 (జనంసాక్షి):** కరీంనగర్ బస్‌స్టాండ్ ఎదురుగా కళాభారతి లోని స్టార్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 16, 2026న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్-2026 సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో జమ్మికుంట ప్రసంగి డాన్స్ స్టూడియో ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో వెస్టర్న్, ఫోక్, క్లాసికల్, ఆల్ స్టైల్స్ తదితర విభాగాల్లో సోలో, డ్యూయెట్, గ్రూప్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ వెస్టర్న్ సోలో విభాగంలో అడ్ల అశ్విత ప్రథమ బహుమతి సాధించగా,సీనియర్ ఫోక్ సోలో విభాగంలో వి.భావన ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. అలాగే జూనియర్ వెస్టర్న్ సోలో విభాగంలో పి.ప్రకృతి ద్వితీయ బహుమతి,జూనియర్ ఫోక్ సోలో విభాగంలో కె. రసగ్న ద్వితీయ బహుమతి సాధించారు. జూనియర్ ఫోక్ డ్యూయెట్ విభాగంలో కె.రసగ్న, పి.ప్రకృతి జంట ద్వితీయ బహుమతి పంద కున్నారు. ఈ సందర్భంగా ప్రసంగి డాన్స్ స్టూడియో డైరెక్టర్ శ్రీలత మాట్లా డుతూ ఇప్పటివరకు మా ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు 15 రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో, 2 జాతీయ స్థాయి నృత్య పోటీల్లో విజయా లను సొంతం చేసుకోవడం మాకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. విద్యా ర్థులు ప్రతి పోటీలో తమ ప్రతిభను నిరూ పించుకుంటూ వరుస విజయాలు సాధిం చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రసంగి డాన్స్ స్టూడియోతో పాటు జమ్మికుంటకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాల పట్ల స్టూడియో మాస్టర్లు, తల్లిదండ్రులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.



# ప్రజావాణికి వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

07 చొప్పున వచ్చాయి.

**మండల, డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు,అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని,స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ,జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

◆పథకాలను బంద్ చేసేకుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

◆ధర్నాలో రేవంత్ రెడ్డి సర్కారు తీరుపై బగ్గుమన్న మండల బిఆర్ఎస్ నాయకులు



**చిగురుమామిడి ఆగస్టు 17 (జనంసాక్షి)** :ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలిచిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్,రైతు బీమా లాంటి పథకాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిగురుమామిడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నిరసన,ధర్నాలు చేపట్టారు. చిగురుమామిడి బస్టాండ్ వద్ద బేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీముఖ్యమంత్రి కేసీఆర్ 2014అక్టోబర్ 2న కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని తెలిపారు.పేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి అనేది పెద్ద ఆర్థిక భారంగా మారకూడదని, ఆత్మగౌరవంతో వివాహం జరగాలనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారని అన్నారు. మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కేసులు వేయిస్తూ పథకాలను బంద్ చేయడానికి కుట్ర చేస్తున్నారని,ఈ పథకాలను బంద్ చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా రమణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజీరెడ్డి, జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,మండల ప్రచార కార్యదర్శి యువ న్యాయవాది,బెజ్జంకి రాంబాబు, బిసి సెల్ మండల అధ్యక్షులు హనుమన్ల సత్యనారాయణ,మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వపాషా,గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్,పిల్లి వేణు,శ్యామాకూర సంపత్ రెడ్డి,మాజీఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్,ఎస్కే సిరాజ్, రావుల వెంకన్న,పరిపాటి రవీందర్ రెడ్డి,ఉపసర్పంచ్ లు గీట్ల తిరుపతిరెడ్డి,కాసర్ల హరీష్ పటేల్,వార్డ్ మెంబర్ మాచర్ల రమేష్,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్,సన్నీళ్ల వెంకటేశం, నాయకులు కూతురు శరభందరెడ్డి,మహంకాళి కొమురయ్య,నిలిగొండ దశరథం,రమేష్,బెజ్జంకి సంపత్,మేదర రవి,సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ యాదవ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీబీ నివారణలో ముందస్తు గుర్తింపు, సమర్థవంతమైన చికిత్సపై ప్రత్యేక దృష్టి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- టీబీ నియంత్రణలో విశేష ఫలితాలు సాధించిన పెద్దపల్లి జిల్లాకు జాతీయ పురస్కారం**



పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) :

టీబీ (క్షయ) నివారణలో ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, పోషకాహార సహాయం అందించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మార్గదర్శకత్వం, పాలనాపరమైన మద్దతుతో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ నియంత్రణకు పలు చర్యలు చేపట్టారు. సంచార వైద్య వాహనాలు, అధునాతన డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలు, నాట్ పరీక్షా పరికరాలను వినియోగిస్తూ విస్తృతంగా స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించి టీబీ కేసులను ముందస్తుగా గుర్తించారు.

**- ముందస్తు గుర్తింపులో అధునాతన సాంకేతికత వినియోగం** : టీబీ కేసులను తొలిదశలోనే గుర్తించేందుకు కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతను వినియోగించారు. చిన్న పరిమాణంలో సులభంగా తరలించగల పోర్టబుల్ ఏఐ సాంకేతికత కలిగిన ఎక్స్‌రే పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి అనుమానిత కేసులను వేగంగా గుర్తించే ప్రక్రియను బలోపేతం చేశారు.మొబైల్ టెస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రజలకు చేరువగా పరీక్షలు నిర్వహించడంతో పాటు, తెమడ పరీక్షల్లో అత్యంత ఖచ్చితత్వంతో పనిచేసే నాట్ పరికరాల ద్వారా టీబీ నిర్ధారణను వేగవంతం చేశారు. దీంతో జిల్లాలో టీబీ వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించేందుకు అవకాశం కలిగింది.

- టీబీ బాధితులకు పోషకాహార సహాయం : టీబీ నిర్ధారణ అయిన బాధితులకు ఉచిత వైద్య సేవలతో పాటు పోషకాహార సహాయం అందించారు.

- జాతీయ స్థాయిలో పెద్దపల్లి జిల్లాకు పురస్కారం కేంద్ర ఆరోగ్య శాఖ నిర్వహించిన 100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో 100 శాతానికి పైగా స్క్రీనింగ్, నాట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి టీబీ నియంత్రణలో విశేష ఫలితాలు సాధించారు. ఈ కృషికి గుర్తింపుగా జిల్లాకు జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది.సమిష్టి కృషితోనే విజయం : జిల్లా యంత్రాంగం, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, మై భారత్ వాలంటీర్ల సమన్వయంతో చేపట్టిన సమిష్టి కృషి వల్లే టీబీ నియంత్రణలో ఈ విజయాన్ని సాధించగలిగామని అధికారులు తెలిపారు. ప్రజల్లో టీబీపై అవగాహన పెంపొందించడంతో పాటు అనుమానిత లక్షణాలు ఉన్నవారు సకాలంలో పరీక్షలు చేయించుకునేలా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## వీణవంక లో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్, పథకాలు కొనసాగించాలని నిరసన,వినతి పత్రం అందించినబిఆర్ఎస్ పార్టీ నాయకులు




**వీణవంక ఆగస్టు 17(జనంసాక్షి)**

వీణవంక మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం రోజున మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసే ఆలోచనలో ఉందని ఆరోపిస్తూ,పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ,ఆధ్వర్యంలో తాసిల్దార్ రమేష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,పేద మధ్యతరగతి కుటుంబాలకుఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదని కోరారు.పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలోషాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి,పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చెందలాగా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,మాడ సాధవరెడ్డి,రాయిశెట్టి లతా శ్రీనివాస్,సర్పంచులు దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్,మహాకల ఉమా శ్యాంసుందర్ రెడ్డి,మండల కుమార్,గాజుల శంకర్,సంపత్ రెడ్డి, ఉప సర్పంచులు తాళ్లపల్లి మహేష్, అనిల్ రెడ్డి,ఎండి ఫసియుద్దీన్,డైరెక్టర్లు కామిడీ శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్లు చదువు మహేందర్ రెడ్డి,కాంత రెడ్డి,మోరే సారయ్య,నాయకులు సిద్ధంపల్లి మహిపాల్ రెడ్డి,ఎండి యాసీన్,గెల్లు మల్లయ్య,గెల్లు రమేష్,గెల్లు కుమార్,వెంకట్ స్వామి,వడ్డేపల్లి భూమయ్య,సంజీవరెడ్డి,భాస్కర్ రెడ్డి, మండల వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాల్సిందే

**కాంగ్రెస్ సర్కార్ అనవసర రాజకీయాలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు**

**బిజెపి జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ హెచ్చరిక**

**ఇల్లంతకుంట జూలై 17(జనంసాక్షి )**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయనున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తిగా స్వార్థ రాజకీయ కోణంలోనే జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పక్కనపెట్టి కేవలం రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో రేషన్ బియ్యాన్ని అమలు చేస్తున్నట్లుగా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. ఇలాంటి రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ సర్కార్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేయబోయే స్మార్ట్ రేషన్ కార్డుల పై దేశ ప్రధాని ఫోటోను కూడా విధిగా ముద్రించాలని డిమాండ్ చేశారు .పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యంలో5 కిలోలు కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని అలాంటప్పుడు కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో ఇచ్చే ముఖ్యమంత్రి మంత్రుల ఫోటోలు మాత్రమే వేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. కేంద్రం అందిస్తున్న బియ్యాన్ని తామే పూర్తిగా ఇస్తున్నట్టుగా ప్రజల్లో భ్రమలు కల్పించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అని అన్నారు. రేషన్ సంక్షేమ కార్డుల విషయంలో అనవసర రాజకీయాలు చేయాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వం భారీ మూల్యం తెలుసుకోవాల్సి ఉంటుందని తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు.

## నాగారం గ్రామ పరిధిలో మద్యం పూర్తి నిషేధం

**- సెప్టెంబర్ 1 నుంచి అమలు... ఉల్లంఘిస్తే రూ.50 వేల జరిమానా**



**మంథని, ఆగస్టు 17, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో మద్యం దుకాణాలు, డ్రగ్స్ అక్రమ విక్రయాలపై గ్రామ సభ కఠిన నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన గ్రామ సభ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం సెప్టెంబర్ 1, 2026 నుంచి గ్రామ పరిధిలో ఎటువంటి మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అలాగే అనుమతి లేకుండా డ్రగ్స్ రవాణా, అమ్మకం, వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు పంచాయతీ ప్రకటించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించి మద్యం దుకాణాలు నిర్వహించినా, డ్రగ్స్ విక్రయించినా రూ.50,000 జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం, డ్రగ్స్ అక్రమ విక్రయాల గురించి సమాచారం ఇచ్చిన వారికి జరిమానా మొత్తంలో నుంచి రూ.5,000 ప్రోత్సాహక నగదు ఇస్తామని పంచాయతీ తెలిపింది. గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజారోగ్యం మరియు మంచి వాతావరణాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంథని పోలీస్ స్టేషన్లో, ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బి. రాజు, ఉప సర్పంచ్ ఎరుకల లలిత, వార్డు సభ్యులు బూడిద శ్రీకాంత్ దాసరి రవీందర్ జక్కుల భాగ్యలక్ష్మి బూడిద తిరుపతి తోకల శైలజ అనసూయ సత్యమ్మ ఎరుకల రాజశేఖర్ ఎరుకల జ్యోతి లు పేర్కొన్నారు. గ్రామస్తులందరూ ఈ నిబంధనలకు సహకరించాలని వారు కోరారు.

## తమిళనాడు దంపతులకు శిశుగృహ పాప దత్తత

**కరీంనగర్, ఆగస్టు 17 ( జనం సాక్షి)**

కరీంనగర్ శిశుగృహలోని ఏడాది వయస్సు గల పాపను తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి సోమవారం చట్టబద్ధంగా దత్తత అందించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన విధానంలోనే పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు. దత్తతకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కరీంనగర్ జిల్లా పరిషత్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, మెంబర్ కళింగ శేఖర్, బి. రాధ, డిసిపిఓ పర్వీన్, శిశు గృహ (ఇంచార్జి) అపూర్వ , జె.తిరుపతి, మునిగంటి రాజ్ కుమార్, సాదినేని రమేష్, అనూష,స్వప్న,రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# భిక్కనూరు రెసిడెన్షియల్ లో కంపు కొడుతున్న వసతులు

◆మరుగుదొడ్ల అధ్వానం.. స్నానానికి వసతుల్లేవు.. పగిలిన వాటర్ ట్యాంక్‌తో ప్రమాదం

◆నెల రోజుల క్రితమే ఎంఈఓ తనిఖీ.. అన్ని సౌకర్యాలు ఉన్నాయంటూ కితాబు!

◆అధికారుల తనిఖీలపై ప్రశ్నలు ? పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో ఆందోళన

◆జిల్లా అధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనం సాక్షి):** భిక్కనూరు మండలంలోగల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు సరైన వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతుంటే అధికారులు తనిఖీ చేసి అన్ని బాగున్నాయని చెప్పడం విడ్డూరంగా ఉంది,వారి తనిఖీలలో కనిపించని విషయాలు చూసి చూడనట్టు వ్యవహరించడంతో అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉన్నటువంటి వసతుల వల్ల రోగాల బారిన పడితే ఎవరు బాధ్యులు, అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు,

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన గురుకుల పాఠశాలలో పరిస్థితులు ఇందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి, రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో హాస్టల్ నిర్వహణలో మరుగుదొడ్లు, స్నానపు వసతులు,త్రాగునీటి సౌకర్యాలు దయనీయంగా మారినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు పిల్లలకు విద్యాబోధన జరుగుతుండగా.. మరోవైపు వారు కనీస పారిశుద్ధ్య వసతుల కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. మరుగుదొడ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి మాటలు కూడా చాలవని తల్లిదండ్రులు అంటున్నారు.

**స్నానం చేయాలన్నా.. బట్టలు ఉతుకోవాలన్నా అవస్థలే**

విద్యార్థులు స్నానం చేయడానికి,బట్టలు ఉతుక్కోవడానికి ఉపయోగించే వాటర్ ట్యాంక్ పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది.ఎప్పుడు పగిలిపోతుందో తెలియని స్థితిలో ఉన్న వాటర్ ట్యాంక్‌తో విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

పిల్లలు రోజువారీ అవసరాలు తీర్చుకోవడానికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దీనిపై తగిన స్థాయిలో దృష్టి సారించకపోవడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**పిల్లల ఆరోగ్యంపై భయం.. పాఠశాల నుంచి తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు సిద్ధం**

అపరిశుభ్ర వాతావరణంలో తమ పిల్లలు ఉంటే అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితులు చూసి కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాల నుంచి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం పరిస్థితి దారుణంగా ఉంది,

పిల్లల భవిష్యత్తు కోసం గురుకులంలో చేర్పించిన తల్లిదండ్రులు.. అక్కడి వాస్తవ పరిస్థితులు చూసి ఆందోళన చెందాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని స్థానికులు అంటున్నారు.

**నెల రోజుల క్రితమే ఎంఈఓ తనిఖీ.. మరి ఈ దుస్థితి ఎందుకు కనిపించలేదు?**

**ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది.**

సుమారు నెల రోజుల క్రితమే మండల విద్యాధికారి ఈపాఠశాలను తనిఖీ చేసినట్లు తెలుస్తోంది.ఆసమయంలో పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు సౌకర్యవంతంగా ఉన్నాయని కితాబు ఇచ్చినట్లు సమాచారం.

మరి ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈదయనీయ పరిస్థితులు అధికారుల కంటికి ఎందుకు కనిపించలేదు? మరుగుదొడ్ల దుస్థితి.. స్నానానికి సరైన వసతులు లేకపోవడం.. వాటర్ ట్యాంక్ ప్రమాదకరంగా ఉండటం వంటి సమస్యలు ఉన్నప్పుడు నెల రోజుల క్రితం జరిగిన తనిఖీలో ఇవన్నీ గుర్తించలేదా? లేక గుర్తించినా పట్టించుకోలేదా? అన్న ప్రశ్నలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి.

తనిఖీ అంటే కేవలం పాఠశాల రికార్డులు పరిశీలించడమేనా? విద్యార్థులు వాస్తవంగా ఏపరిస్థితుల్లో ఉంటున్నారో కూడా చూడాల్సిన బాధ్యత అధికారులకు లేదా? అని వారు నిలదీస్తున్నారు.

**'అంతా బాగుంది' అన్న నివేదికకు.. కళ్లముందు కనిపిస్తున్న దుస్థితికి పొంతనేది?**

ఒకవైపు అధికారులు పాఠశాలలో సౌకర్యాలు బాగున్నాయని చెబుతుండగా.. మరోవైపు విద్యార్థులు కనీస సౌకర్యాల కోసం ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు రావడం తీవ్ర చర్చకు దారితీస్తోంది.

అధికారుల తనిఖీ నిజంగా క్షేత్రస్థాయిలో జరిగిందా? జరిగితే ఈ సమస్యలు ఎందుకు గుర్తించబడలేదు?అన్నది





జిల్లా అధికారులు తేల్చాల్సిన అంశంగా మారింది.

**జిల్లా అధికారులు ఇప్పటికైనా కళ్లుతెరవాలి!**

విద్యార్థుల ఆరోగ్యం,భద్రతకు సంబంధించిన ఈ అంశాన్ని సాధారణ వసతుల సమస్యగా తీసుకోకుండా జిల్లా కలెక్టర్, సంబంధిత గురుకుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసి, మరుగుదొడ్లు, స్నానపు గదులు, నీటి ట్యాంకులు, తాగునీరు, విద్యార్థుల వసతి గదులు తదితరాలను స్వయంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు అక్కడికి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడితే 'రికార్డుల్లో ఉన్న సౌకర్యాలు' ఎంతవరకు వాస్తవంగా అందుబాటులో ఉన్నాయో స్పష్టమవుతుందని స్థానికులు అంటున్నారు.

పిల్లలు అనారోగ్యానికి గురైన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు.. అంతకుముందే మేల్కొని సమస్యలను పరిష్కరించాలి.

నెల రోజుల క్రితం 'అన్నీ సౌకర్యంగా ఉన్నాయి' అన్న తనిఖీకి.. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న దుస్థితికి మధ్య ఉన్న వ్యత్యాసంపై జిల్లా అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలి.

రెసిడెన్షియల్ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే విద్యాలయం.. సమస్యలతో పిల్లలను ఇబ్బంది పెట్టే ప్రదేశంగా మారకూడదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భిక్కనూరు రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో హాస్టల్ వసతి నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన





వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యపై అవగాహన కల్పించాలి**

పెద్దపల్లి/సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) : -విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.సుల్తానాబాద్ మండలంలోని ఎం.జె.పి.టి.బి.సి. డబ్ల్యూ.ఆర్.ఐ. ఈ.ఎస్ బాలికల డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాలలోని చాంబర్ ఆఫ్ డ్రీమ్స్ ను ప్రారంభించి,డార్మిటరీ, వంటగది,తరగతి గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.- విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించాలి : విద్యార్థులకు వారి ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్ గైడెన్స్ అందించాలని సూచించారు. ఉన్నత విద్య, వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పీజీ కోర్సులకు సంబంధించిన అవకాశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టరేట్ ద్వారాటాస్క్ సహకారంతో విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్, వి హబ్ ద్వారా అందిస్తున్న వివిధ కోర్సులు, శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. -అకడమిక్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై దృష్టి : విద్యార్థులు అకడమిక్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలను పొందేందుకు నైపుణ్యాలు ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులు తమ విద్యతో పాటు



ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు.కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఓ మణిదీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ వనజతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్.. ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరికలు

**పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. పెద్దపల్లి పట్టణం బండారికుంట 19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన యూత్ సభ్యులతో కలిసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నాయకులు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. శ్రీనివాస్ నాయకత్వంలో పనిచేసేందుకు పార్టీలో చేరినట్లు షఫీ తెలిపారు. ఆయనతో పాటు నవాబ్, ఎండి గౌస్, ఇంతియాజ్‌ఖాన్, ఎండి అహ్మద్,ఎండిసోను, షకీల్,ఆఫీజు, చంద్‌పాషా, నవీద్,హజార్,తదితరులు చేరారు.కార్యక్రమంలో కుక్క కనకరాజు,కుక్క చరణ్,మాచర్ల సాగర్,పేర్క సాయి,నరేష్,శ్రావణ్,సృజిత్,గనీ,విజయ్, శ్రీనాథ్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.



## టాస్-ఉల్లాస్ కార్యక్రమాల అమలుపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం

**టాస్-ఉల్లాస్ కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనంసాక్షి)** సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో టాస్?ఉల్లాస్ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, డీఆర్‌డీఓ, పీడీ మెప్మా, ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయ అధికారి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ టాస్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. 2026?27 విద్యా సంవత్సరానికి టాస్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన అభ్యర్థులను గుర్తించి ప్రవేశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా రానున్న సెప్టెంబర్ 2026 ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్షకు అర్హులైన అభ్యాసకులను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో పరీక్షకు హాజరు కాని వారు, ఉత్తీర్ణత సాధించని అభ్యాసకులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో నమోదు చేయాలని తెలిపారు. అక్షరాస్యత అభ్యాస కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా అక్షరాస్యత తరగతులు నిర్వహించి అభ్యాసకులకు అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు. టాస్, ఉల్లాస్ కార్యక్రమాల అమలులో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుని జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, సీఎంఆర్ బకాయిలపై కఠిన చర్యలు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

- **38 మంది రైస్ మిల్లర్ల వద్ద రూ.238 కోట్ల మేర బకాయిలు**
- **7 క్రిమినల్ కేసులు నమోదు, ఒకరిపై పీడీ యాక్ట్ అమలు.. 31 మిల్లుల్లో పంచనామా కొనసాగింపు**

**పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) :** ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకుని, నిబంధనల ప్రకారం సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా బకాయిలు పెట్టిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్‌కు సంబంధించి లిలి38 మంది రైస్ మిల్లర్ల వద్ద సుమారు రూ. 238 కోట్ల మేర బకాయిలులిలి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, తరలింపు, లెక్కల్లో చూపకపోవడం తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, రికార్డులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ధాన్యం విషయంలో లిలి7 క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒకరిపై పీడీ యాక్ట్ కేసు కింద చర్యలు తీసుకున్నట్లులిలి తెలిపారు. మరో లిలి31 రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు, సీఎంఆర్ డెలివరీ, సంబంధిత రికార్డులపై పంచనామా ప్రక్రియ కొనసాగుతోందనిలిలి వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం ప్రజాధనం ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి అని, కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని నిబంధనల మేరకు మిల్లింగ్ చేసి, నిర్ణీత సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పగించిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా ఉంచడం, ఇతర అవసరాలకు మళ్లించడం లేదా సీఎంఆర్‌ను అందించకుండా బకాయి పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని లిలక్ష్మీ ఇండస్ట్రీస్‌పై ఆగస్టు 6న నిర్వహించిన తనిఖీలో ప్రభుత్వ ధాన్యం నిల్వలు భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించినట్లులిలి కలెక్టర్ తెలిపారు. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మొత్తం లిలి7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్‌గాలిలి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని,25 శాతం పెనాల్టీతో కలిపి లిలిరూ. 24.18 కోట్ల మేర డిఫాల్ట్ మొత్తంలిలి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత మిల్లర్ ప్రభుత్వ ధాన్యాన్ని సక్రమంగా లెక్కించకపోవడం, సీఎంఆర్‌ను అందించకపోవడం వంటి అంశాలపై టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసలు రికార్డులు, ధాన్యం అప్పగింత వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు, రవాణా వివరాలు, భౌతిక తనిఖీ నివేదికలను పరిశీలించి పూర్తి వివరాలను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు. కొన్ని మిల్లుల వద్ద గత సీజన్లకు సంబంధించిన



ప్రభుత్వ ధాన్యం కూడా భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత రికార్డులను పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బకాయిల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా లిలితనిఖీలు, పంచనామాలు, రికార్డుల పరిశీలన నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన సీఎంఆర్‌ను సకాలంలో అందించడంతో పాటు, బకాయిలను పూర్తిగా వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై లిలిక్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, బకాయిల వసూలు, రెవెన్యూ రికవరీ తదితర చట్టపరమైన చర్యలులిలి తప్పవని లిజిల్లా కలెక్టర్‌లి హెచ్చరించారు.

## 20 మంది లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- భూముల రిసర్వే కార్యక్రమంలో భాగస్వామ్యం కానందుకు చర్యలు**

పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) : జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన భూముల రిసర్వే కార్యక్రమంలో పాల్గొనని 20 మంది లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో సర్వేలో ఆసక్తి ఉన్న 129 మంది అభ్యర్థులకు శిక్షణ అందించి, వారికి లైసెన్స్ సర్వేయర్లుగా లైసెన్సులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రిసర్వే కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్లు భాగస్వామ్యం కావాల్సి ఉన్నప్పటికీ, విధుల్లో పాల్గొనని 20 మంది లైసెన్స్ సర్వేయర్లపై చర్యలు తీసుకుంటూ వారి లైసెన్సులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న రిసర్వే కార్యక్రమానికి లైసెన్స్ సర్వేయర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## ప్రజావాణి కి ఫిర్యాదుల వెల్లువ సత్వర పరిష్కారానికి ఆదేశాలు

**నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 17 జనంసాక్షి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, ట్రైనీ ఆర్డీఓ సందీప్, రూరల్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు మహిళలకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు

**- ఆపరేషన్ ముందు అవసరమైన పరీక్షల అనంతరం తగు జాగ్రత్తలతో విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ లు - డాక్టర్ కే శ్రీధర్ (సూపరిండెంట్)**

**పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రానికి చెందిన 23 సంవత్సరాల గర్భిణి మొదటి నెల నుంచే జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలుచేయించుకుంటున్నారు. సదరు గర్భిణికి (థ్రాంబోసైటోపీనియా) ఉన్న కారణంగా, గర్భధారణ ప్రారంభం నుంచే రక్త కణాలు కౌంట్ తక్కువగా ఉండి సుమారు 50,000 వరకు ఉన్నాయనీ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వైద్యులు ప్రతి నెలా పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన జాగ్రత్తలు మరియు చికిత్స అందిస్తూ గర్భధారణను పర్యవేక్షించారు. సోమవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ సూచనలతో మరియు వారి పర్యవేక్షణలో అవసరమైన విధంగా రక్త కణాలు ఎక్కించి, సురక్షితంగా ప్రసవం నిర్వహించారు.. ప్రస్తుతం తల్లి మరియు శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అధిక ప్రమాద గర్భధారణ (ఐ రిస్క్ ప్రెగ్నెన్సీ) అయినప్పటికీ, సమయానుకూలమైన పర్యవేక్షణ, అవసరమైన చికిత్స మరియు సమన్వయంతో సురక్షితమైన ప్రసవం నిర్వహించడం జరిగిందని సూపరిండెంట్ తెలిపారు. ఈ రెండు శస్త్ర చికిత్సలలో ఆర్థోపెడిషన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్, గైనకాలజిస్టు డాక్టర్ రవళిక మరియు అనేసస్తేషియా డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఓటి సిబ్బందిని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.



జనంసాక్షి

# ప్రజావాణి లో పలుసమస్యలపై వినతిపత్రం అందించిన మహితాపూర్ గ్రామ వార్డు సభ్యులు




**రాయికల్ ఆగస్టు 17 జనంసాక్షి:**
నూతనంగా ప్రతి మండల కేంద్రంలో ప్రతి సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో రాయికల్ మండల కేంద్రమైన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి నోడల్ అధికారి బింగి చిరంజీవి పర్యవేక్షణ లో బాగంగా సోమవారం స్థానిక తహసిల్దార్ నాగార్జున మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహితాపూర్ గ్రామానికి చెందిన పలు సమస్యలు గ్రామంలో మూడవ వార్డు యందు కోడి మ్యాల శారదా మరియు పారిపేలి మల్లయ్య సంగ రాజు ల సందు లో కరెంట్ స్తంభాలు లేకపోవడంతో రాత్రివేళల్లో కరెంటు సరఫరా లేకపోవడంతో ఆసంది నుండి నడిచే వారికీ మరియు అక్కడ నివసిస్తున్న ఇండ్లకు సంబంధించిన వారి ఇండ్ల లో కీ రాత్రి వేళల్లో పగటిపూట అందరి గృహంలో నికి చాలా పెద్దా పెద్ద నాగు పాము లు ఇతర పాములు తరచుగా వస్తున్న నేపథ్యంలో అందరూ భయాందోళనకు గురవుతున్నారు. అందుకని మూడవ వార్డు లో మరియు ఒక్కటో వార్డు యందు కొయ్యడి సదా శివ రెడ్డి ఇంటి సందులో కరెంటు స్తంభాలు లేకపోవడంతో మరియు బేతి రాధ ఇంటి ముందు కొట్ట మూల వద్ద కరెంటు స్తంభాలు లేక పోవడంతో రాత్రి వేళల్లో అందరికీ ఇబ్బందులు పడుతున్నారు మరియు రెండవ వార్డు ఎనిమిదో వార్డు యందు బుడగజంగల కాలనీల యందుఅవసరమైనచోట్ల. అందుకుగాను వెంటనే స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని వార్డు సభ్యులు కోరారు మహితాపూర్ గ్రామ గన్నే గుట్ట దుర్గ మాతా ఆలయం వద్ద బస్సులు ఆపాలని వినతిపత్రం అంద చేసిన వార్డు సభ్యులు. మహితాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ గుడి దగ్గర గన్నే.గుట్ట పైన ఉన్న అమ్మవారిని దర్శించుకునుట కోరకు గ్రామస్తులు మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మరియు రాయికల్ మండల కేంద్రమైన పట్టణంలో నుండి మరియు కోరుట్ల మండలం నుంచి జగిత్యాల మండలం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు కానీ అటు కోరుట్ల బస్టాండ్ మరియు ఇటు రాయికల్ బస్టాండు వద్ద ప్రజలు మరియు దుర్గ మతా భక్తులు అధిక సంఖ్యలో బస్సులో ప్రయాణిస్తున్న నీదు వలన అక్కడ ప్రతి రోజూ మరియు ప్రతీ శుక్రవారం రోజూ చాలా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు కావున దుర్గ మాత ఆలయం గన్నె గుట్ట వద్ద బస్సులను అపాకా పోవటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వెంటనే బస్సు లు ఆపాలని సోమవారం జరిగిన రాయికల్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి అధికారి నోడల్ అధికారి భింగి చిరంజివి కి వినతిపత్రం గ్రామ పంచాయతీ పరిధిలోని మూడవ వార్డు సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ ఎనిమిదో వార్డు సభ్యులు యాదవ సంఘం అధ్యక్షులు బుస గంగా మల్లయ్య ఆరో వార్డు సభ్యులు భూపల్లి పరమేష్ లు కలిసి వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 17 ( జనం సాక్షి)**
విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్లుగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. పేదరికం విద్యార్థుల చదువుకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థుల నిరసనలు, విద్యాసంస్థల బంద్‌లు చేపట్టినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కమిటీల పేరుతో రెండేళ్లుగా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.
రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పలు విద్యాసంస్థల యాజమాన్యాలు చదువులు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆగస్టు 20లోపు కోర్టు ఆదేశాలను అమలు చేసి విద్యార్థుల ఖాతాల్లో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు వెల్దిరాజు మానుపాటి కార్తీక్, మానుపాటి సవర్ధన్, కట్ట శ్రీకర్, వంశీ, అరుణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి తొలి రోజు 3 దరఖాస్తులు

**మల్యాల ఆగస్టు 17 (జనంసాక్షి)**
మల్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1. గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.తొలిరోజు 3 రెవెన్యూ సంబంధించిన ఫిర్యాదులే వచ్చాయని అధికారులు తెలిపారు.తొలి పిర్యాదు రేషన్ సమస్యపై రేషన్ కార్డు ఉన్నా 4 నెలలుగా బియ్యం రావట్లేదని,ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 3 నెలల బియ్యం కూడా కోల్పోయే ప్రమాదం ఉందని నూకపల్లికి చెందిన మానస కుటుంబం తరపున ఆమె సోదరుడు ఫిర్యాదు చేశాడు.మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు యధావిధిగా కొనసాగించాలని,పెండింగ్లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే,డబ్బులు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు.మండల పరిధిలోనే పరిష్కరించగల సమస్యల కోసం తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రజలు మండల స్థాయి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి ఎంపీడీఓ తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ స్వాతి,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపివో ఆమని వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**- అర్హులైన బీడీ కార్మికులకు, వృద్ధులకు పెన్షన్లు అందించాలి**
**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటే ఎల్లారెడ్డి డిమాండ్**
**- కార్యదర్శికి వినతి పత్రం అందజేత**

**కోనరావుపేట(జనంసాక్షి):**
కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన బీడీ కార్మికులు, వృద్ధులకు వెంటనే పెన్షన్లు అందించాలని అన్నారు. ప్రభుత్వం, సంబంధిత యాజమాన్యాలు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు కావస్తున్నా అర్హులైన బీడీ కార్మికులకు, వృద్ధులకు పెన్షన్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, లావణ్య, భాస్కర్, లత, శివ, లక్ష్మణ్, శోభారాణి, లత, లవణ్య, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతుల వెల్లువ

**ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలతో 42 దరఖాస్తులు**

**రాయికల్ ఆగస్టు17జనంసాక్షి :**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి రాయికల్ మండలంలో విశేష స్పందన లభించింది. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 42 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో భింగి చిరంజీవి తెలిపారు. శాఖల వారీగా పరిశీలిస్తే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 23, రెవెన్యూ శాఖకు 6, తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్)కు 4, మున్సిపల్ శాఖకు 5, గృహ నిర్మాణ శాఖకు 1, రోడ్లు?భవనాల శాఖకు 1, రోడ్డు రవాణా శాఖకు 1, ఆర్టీసీ శాఖకు 1 దరఖాస్తు చొప్పున అందాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అత్యధికంగా వినతులు రావడం గమనార్హం.ప్రజావాణిలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, భూ రికార్డుల సవరణ, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు, విద్యుత్ సమస్యలు, ఒంటరి మహిళ ధ్రువపత్రాలు, మున్సిపల్ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చాయి.




## భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**గంగాధర ఆగస్టు17 ( జనంసాక్షి):**
గంగాధర గ్రామంలో నూతనంగా ప్రతిపాదించిన డిబి1 కాలువ నిర్మాణం భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలని గ్రామస్తులు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ఎల్లమ్మ చెరువు ఆధారంగా ఉన్న పూరతన కాలువ ద్వారా గత అనేక దశాబ్దాలుగా పొలాలకు నిరందుతుంది ఆ నీటి సదుపాయంతో వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నామని అన్నారు.కాలువ నిర్మాణం చేపట్టడం వలన మా విలువైన వ్యవసాయ భూములు కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే డిబి1 కాలువ నిర్మాణం భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మడ్లపెల్లి గంగాధర్,జారతి రాజన్న,గంట కిషన్,చోల్లూరి రామయ్య,చిరుత చంద్రయ్య, రాజయ్య,సాగర్,లచ్చున్న తదితరులు పాల్గొన్నారు.






## జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 17 ( జనం సాక్షి)**

డిప్లొమా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ హెచ్చరించారు. జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లొమా కోర్సులను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానం చేయడం సరికాదన్నారు. డిప్లొమా విద్యను ఎస్‌బీటీఈటీ పరిధి నుంచి తొలగించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశించే అవకాశం ఉందని, అయితే జీవో నెంబర్ 97లో దీనిపై స్పష్టత లేదన్నారు. పాలిటెక్నిక్ విద్యను మరింత అభివృద్ధి చేయాల్సింది పోయి దాని స్థాయిని తగ్గించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా డిప్లొమా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సన్నీ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**వీణవంక ఆగస్టు 17(జనం సాక్షి)**



వీణవంక మండలంలోని కొండపాక మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సోమవారం ఉదయం 11:30గంటల సమయంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు.ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ తోపాటు వ్యక్తి ని పోలీసులు పట్టుకొని,అతని పై చట్టపరమైన కేసు నమోదు చేయడం జరిగింది.పట్టుబడిన నిందితుని,వాహనం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్న కొండపాక గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కొలుగురి రాజ్ కుమార్,ట్రాక్టర్ నెంబర్:టీ 02జఆ4422,ట్రాలీ నెంబర్ టీ02జఆ4423.ఇట్టి ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగింది.ఎస్ఐ ఆవుల తిరుపతిమాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే వారి సమాచారం మాకు ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు ఎంతటి వారైనా ఎవరైనా ఉపేక్షించేది లేదని,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.



## శ్రావణ మాసం సందర్భంగా దేవాలయాల వద్ద పారిశుధ్య పనులు

**మంథని, ఆగస్టు 17, (జనంసాక్షి ) :**

శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బోయిని పేటలో గల బాలవీర హనుమాన్ దేవాలయం, కలిగారమ్మ దేవాలయం మరియు నాగులమ్మ దేవాలయాలకు తరలివస్తున్నారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయాల ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను తొలగించి ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ మాసంలో దేవాలయాలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , యేల్లంకి వంశీధర్, నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నిరసన

**ఎడపల్లి, ఆగస్టు 17 ( జనంసాక్షి ) :**



కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసే ఆలోచనలో ఉందని ఆరోపిస్తూ, పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదని కోరారు. పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేరడి శ్రీరామ్, నాయకులు దుబ్బాక రవీందర్ గౌడ్, అల్తాఫ్, వడ్డపల్లి శ్రీనివాస్, బర్దీపూర్ ప్రవీణ్, ఇసాక్, ఇస్తారి, బాబర్, బట్టు హన్మాండ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొల్లగూడెం డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

**మంథని, ఆగస్టు 17, ( జనంసాక్షి ) :**

పెద్దపల్లి జిల్లామంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ప్రాంత ప్రజలు డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం పాలకవర్గం దృష్టికి రావడంతో, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డిఎంఎఫ్టి నిధుల నుంచి రూ. 20 లక్షలు కేటాయించి గొల్లగూడెం ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేం దుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, యేల్లంకి వంశీధర్, నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో స్టే కారణంగానే పథకం అమలులో జాప్యం

**పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్**

**రాయికల్ ఆగస్టు17 జనంసాక్షి**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాలు చేస్తూ అడ్వకేట్ విజయ్ గోపాల్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా చెక్కుల పంపిణీలో జాప్యం ఏర్పడిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్ అన్నారు.సోమవారం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వారు...అర్హులైన నిరుపేద ఆడ బిడ్డ కుటుంబానికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ హైకోర్టు పిటిషన్ తోనే జాప్యం ఏర్పడిందని తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేయడం విదురంగా ఉందన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేక ఉనికి కోసమే నిరసన తెలుపుతున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లను,పెన్షన్ ఇవ్వలేదని 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో పెన్షన్ వచ్చే భర్త మృతి చెందితే భార్యకు వితంతు పింఛన్ వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం 7 రకాల పింఛన్ల కు ప్రభుత్వం దరఖాస్తుకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.ప్రజలు సంతోషంగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని వారిని తప్పుదోవ పట్టించేందుకు నిరసనలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు.అర్హులైన వారు ఈపాస్ ద్వారా కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ దరఖాస్తులు తీసుకుంటుం దని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారని పథకం అమలు ఎక్కడ ఆగలేదన్నారు.బీడీ పెన్షన్ టేకేదార్ పెన్షన్ లేబర్ అధికారుల ద్వారా ప్రభుత్వం సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.ఈ పథకాలపై దాఖలైన పిటిషన్ ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉండగా తదుపరి విచారణను సెప్టెంబర్ 9కు వాయిదా వేశారన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు పిప్పోజి మహేందర్ బాబు,సుధావేణి మురళి,అల్లే పురుషోత్తం,సుదర్శన్,ముక్కెర ప్రసాద్,అనుమండ్ల చంద్ర తేజ,కానవేని రాజేష్, గట్టు నవీన్, కొత్తపెల్లి అరవింద్,కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెంటాకుర్దు క్యాంపు పాఠశాలలోకంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**బోధన్, ఆగస్టు 17 ( జనంసాక్షి ) :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెంటాకుర్దు క్యాంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంట గంగాధర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆధునిక విద్యలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం కంప్యూటర్ ల్యాబ్‌లను మంజూరు చేసిందన్నారు. ఈ కంప్యూటర్ల ద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకుని ఉత్తమ ప్రతిభ కనబరచాలని, నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్ విద్య అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను నిర్దేశించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక సుబ్బారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణకుమారి, సహకార సంఘం చైర్మన్ అమర్నాథ్ బాబు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, ఉపాధ్యాయులు శేఖర్, రజిని, అనురాధ, ప్రేమ్‌కుమార్, వాసు, సాయిరాం, పిఆర్టియు అధ్యక్షులు థామస్, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ నిరసన

**గంగాధర, ఆగస్టు 17 (జనంసాక్షి):** కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం గంగాధర ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.అనంతరం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. తులం బంగారం హామీని అమలు చేయకుండా ఉండేందుకే బంగారం ఎగ్గొట్టేందుకే కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు బాల్య వివాహాల నివారణకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడిందన్నారు. గతంలో రూ.51,116తో ప్రారంభమైన ఈ పథకాన్ని రూ.1,01,116కు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. మహిళలు, బాలికల సంక్షేమం కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేస్తోందని సుంకె రవిశంకర్ విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరపున కోర్టులో పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు సాగి మహిపాల్‌రావు, వేముల దామోదర్, ఎండీ నజీర్ హుస్సేన్, మల్లపెల్లి గంగాధర్, జోగు సాగర్, వడ్లూరి ఆదిమల్లు, ముక్కెర మల్లేశం, రాసురి మల్లేశం, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, పొట్టాల కనకయ్య, తోట మహిపాల్, మల్లపెల్లి రమేష్, లింగాల దుర్గయ్య, దూలం శంకర్‌గౌడ్, సముద్రాల అజయ్, తుం మల్లయ్య, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ కార్మికునికి ఆర్థిక సహాయం

**గంగాధర ఆగస్టు17(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన పారిశుద్ధ కార్మికుడికి గ్రామ పంచాయితి పాలకవర్గం ఇరవయి ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.గంగాధర మండల చెర్లపల్లి (ఆర్) గ్రామానికి చెందిన మాంకాళి మల్లయ్య అనే పారిశుద్ధ కార్మికుడు శనివారం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా కరీంనగర్ లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కుటుంబ పరిస్థితి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండటంతో గ్రామ సర్పంచ్ ఎట్టేపు కనుకయ్య పాలకవర్గంతో కలిసి సోమవారం ఆసుపత్రికి వెళ్ళి మల్లయ్యను పరామార్శించి పదివేలు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి పదహారు వేల రూపాయలను గాయపడిన కార్మికుడి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కార్మికునికి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, వార్డు సభ్యులు వేల్పుల రాములు, అమిరిశెట్టి పద్మ మాదన్న, దొనుకుంటి లావణ్య తిరుపతి, అమిరిశెట్టి లత వెంకటేష్, జవ్వాజి సంతోష్, గుడిసె తిరుపతి, కార్యదర్శి శేఖర్, తూడి తిరుపతి, బూరుగు రమేష్, తదితరులు ఉన్నారు.

# దళితులపై ప్రేమ ఉంటే అరుంధతి కళ్యాణ మండపాన్ని పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచన

**శంకరపట్నం, ఆగస్టు 17 జనంసాక్షి** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు దళితులపై నిజమైన ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే శంకరపట్నం మండల కేంద్రంలోని అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణ పనులు గతంలోనే 70 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయని, అయినప్పటికీ మిగిలిన పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడంలో ప్రస్తుత ఎమ్మెల్యే విఫలమయ్యారని రసమయి ఆరోపించారు. దళితుల సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఈ మండపాన్ని పూర్తి చేసి తన నిబద్ధతను నిరూపించుకోవాలని సూచించారు.

మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు. అర్కన్ల వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదన్నారు. పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణంపై కూడా ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళల పింఛన్ల విషయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని రసమయి విమర్శించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు కోతలు విధిస్తూ ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ హామీని విస్మరించిందని అన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే అనుచరులు, షాడో ఎమ్మెల్యే పేరుతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రసమయి బాలకిషన్ ఆరోపించారు. చెరువుల్లో మట్టి, వాగుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని, ఈ వ్యవహారాలపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొయ్యడ పరశురాములు, సర్పంచులు తాళ్లపల్లి మొగిలిగౌడ్, మాజీ సర్పంచులు గోపు విజయ్‌కుమార్‌రెడ్డి, రెడ్డి గట్టుస్వామి, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్‌కుమార్, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు పొద్దుటూరి సంజీవరెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సదాశివరెడ్డి, గూళ్లరమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, గుర్రం శ్రీకాంత్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 17 ( జనంసాక్షి)** కరీంనగర్‌లోని అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థుల సమాఖ్య (ఎంఎస్ఎఫ్) నూతన కమిటీ నిర్మాణం, మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయడంపై సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో–ఇంచార్జి చెంచల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాదిగ జాతితో పాటు పీడిత వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగుతున్న ఉద్యమం, సాధించిన ఫలితాలు, భవిష్యత్ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. ఉద్యమంలో మాదిగ విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం గంగ నరేష్ మాదిగ సమావేశాన్ని సమన్వయం చేశారు.అనంతరం కళాశాల ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె. చరణ్ తేజ మాదిగ, అధికార ప్రతినిధిగా రాజశేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కె. విశ్వనాథ్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా శశికుమార్ మాదిగ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఆర్. వేణు మాదిగ, నోహా కుమార్, కార్యవర్గ సభ్యులుగా లోకేశ్వర్, విశ్వనాథ్ మాదిగ తదితరులను ఎన్నుకున్నారు.

# త్నాపూర్ - రామగిరి ఖిల్లా రహదారి వెడల్పుకు తీర్మానం

## మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ శ్రీహర్ష ఆదేశాలతో...

**రామగిరి జనంసాక్షి :** రామగిరి మండలం రత్నాపూర్ – రామగిరి ఖిల్లా రహదారి వెడల్పునకు గ్రామస్తులు తీర్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు కొరకు 280 ఎకరాల స్థలం ను ప్రభుత్వం సేకరించింది. ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలు ఈ ప్రాంతంలో పర్యటించారు. రోడ్డు వెడల్పు చేయించాలని, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో 25 ఫీట్ల రోడ్డు ఇవ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. వెంటనే గ్రామంలో మార్కింగ్ చేశారు. తీర్మానం కాపి నీ జిల్లా కలెక్టర్ కు అందనివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక – ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతి ? వెంకటేష్, జక్కుల పద్మ చందన్ కుమార్, కెక్కర్ల ఉషా అశోక్, కందే లక్ష్మి గట్టయ్య, కందే సాహితీ పోశం, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ, వివిధ పార్టీల నాయకులు సందవేన కుమార్, కొండు లక్ష్మణ్, ధర్ముల వెంకటేష్, కొవ్వూరీ సురేష్, భాద్రపు కృష్ణమూర్తి, కొండు అంజన్న, జీకే యాదవ్, కనవేన సదానందం, పబ్బ మొగిలి, బొంగురల.రవి,ఇజ్జగిరి సంపత్, దాసరి మల్లి తదితరులు పాల్గొన్నారు.



## డ్యాన్స్ కాంపిటీషన్స్ లో కంఫర్ట్ విద్యార్థుల ప్రతిభ

**కమాన్ పూర్ ఆగస్టు 17, ( జనంసాక్షి ) :** స్టార్ డ్యాన్స్ అకాడమీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ లోని కళ భారతిలో నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కంఫర్ట్ విద్యార్థులు అధ్భుతమైన నృత్య ప్రదర్శనలతో అలరించారు. అద్భుత ప్రదర్శన చేసిన చిన్నారులను స్టార్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు కౌశల్ ధనరాజ్, బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు తుమ్మల విజయ్ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవ ప్రశంస పత్రాలతో, బహుమతులతో సత్కరించారు.



# పేదల పథకాలను నిర్వీర్యం చేసే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలి

- **కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి**
- **మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) : పేద,మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థికభారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద మొదట రూ. 51,000 ఆర్థిక సహాయం అందించగా, అనంతరం దానిని రూ. 75,116కు, ఆ తర్వాత రూ. 1,00,116కు పెంచినట్లు తెలిపారు. ఈ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందించే సహాయం ఆలస్యం కావడం వల్ల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆర్థిక సహాయం అందించాలని



ఆయన డిమాండ్ చేశారుఈ పథకాలను నిర్వీర్యం చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ప్రజాఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ టి ఎస్ టి చైర్మన్ చిరుమల్ల రాకేష్ ,జిల్లా గ్రంథాలసంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, బిఆర్ఎస్ నాయకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రుల సభ స్థలిని పరిశీలించిన డిసిపి, ఏసిపి

## అభివృద్ధి పనుల పరిశీలన వాహనాల పార్కింగ్ స్థలాల సందర్శన

సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) : ఈ నెల 19న సుల్తానాబాద్ మండల కేంద్రంలో నిర్వహించే మంత్రుల పర్యటనతో పాటు సభ స్థలి ని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ లు సోమవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో నిర్వహించే అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమం తో పాటు గర్రెపల్లి, సుల్తానాబాద్, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గంలోని మండలలలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల అభివృద్ధి పనుల సభస్థలిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు ల సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా 6 వేలకు పైగా ప్రజలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని మంత్రుల పర్యటన సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప రి శీ లి ం చ డ ం జరుగుతుందని వివరించారు. సభాస్థలి వద్ద విఐపి గ్యాలరీ తో పాటు ప్రెస్ ప్రజలు కూర్చునే ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గర్రెపల్లి లో 100 కోట్లతో పెగడపల్లి వరకు ప్రారంభించబోయే రోడ్డును సందర్శించారు. వాహనాలకు సంబంధించిన



పార్కింగ్ ప్రదేశాలను సైతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



- **విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యపై అవగాహన కల్పించాలి**
- **ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి**
- **ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఐ.ఈ.ఎస్ బాలికల డిగ్రీ కళాశాల పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష**

సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.సోమవారం మండలంలోని ఎం.జె.పి.టి.బి.సి. డబ్ల్యూ.ఆర్.ఐ. ఈ.ఎస్ బాలికల డిగ్రీ కళాశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాలలోని చాంబర్ ఆఫ్ డ్రీమ్స్ ను ప్రారంభించి, డార్మిటరీ, వంటగది,తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

**- విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించాలి :**

విద్యార్థులకు వారి ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్ గైడెన్స్ అందించాలని సూచించారు. ఉన్నత విద్య, వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పీజీ కోర్సులకు సంబంధించిన అవకాశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ ద్వారా టాస్క్ సహకారంతో విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్, వి హబ్ ద్వారా అందిస్తున్న వివిధ కోర్సులు, శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**- అకడమిక్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై దృష్టి :**

విద్యార్థులు అకడమిక్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలను పొందేందుకు నైపుణ్యాలు ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులు తమ విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఓ మణిదీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ వనజతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ.24.18 కోట్ల ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో ఇద్దరు అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన డీసీపీ రాం రెడ్డి**

పెద్దపల్లి,ఆగస్టు 17(జనంసాక్షి) : రూ. 24.18 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి తెలిపారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ జి. కృష్ణ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కేసు వివరాలను వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ(టి జి ఎస్ సి ఎస్ సి ఎల్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో కే ఎం ఎస్ 2023-24లో సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని. లక్ష్మి ఇండస్ట్రీస్కు కస్టమ్ మిల్లింగ్ కోసం 10,015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని అప్పగించారు.అప్పగించిన ధాన్యానికి అనుగుణంగా 6,662.880 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా,మిల్లర్ ఇప్పటివరకు 1,577.289 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని మాత్రమే అందించారు. అదనంగా 64.872 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ కు సమానమైన నగదు స్వీకరించబడింది.దీంతో 5,020.719 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం బకాయి ఉండగా,దానికి సమానమైన 7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్ అయినట్లు అధికారులు గుర్తించారు.దీని ద్వారా ప్రభుత్వానికి జరిగినట్లు గుర్తించిన ఆర్థిక నష్టం లిలిరూ. 24,18,59,070/-లిలిగా ఉందనీ తెలిపారు. 06-08-2026న సివిల్ సప్లైస్ అధికారులు. లక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును భౌతికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్‌కు అప్పగించిన ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన స్టాక్ మిల్లు ప్రాంగణంలో భౌతికంగా అందుబాటులో లేదని గుర్తించారు.అప్పగించిన ప్రభుత్వ ధాన్యం నిల్వలను సక్రమంగా లెక్కల్లో చూపకపోవడంతో, ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగం చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.పెద్దపల్లి జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు.ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం,బియ్యం విషయంలో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# కొడుకు అన్నం పెట్టడం లేదని ప్రజావాణి నీ ఆశ్రయించిన వృద్ధురాలు

**- కోట్లు ఉన్న కన్నతల్లికి అన్నం పెట్టని వైనం**



సుల్తానాబాద్,ఆగస్టు 17 (జనంసాక్షి) : నవ మాసాలు మోసి కానీ పెంచిన కన్న కొడుకు తల్లికి అన్నం పెట్టకపోవడంతో ప్రజావాణిలో అధికారులను ఆశ్రయించిందో ఓ వృద్ధురాలు వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న సిరిపురం రాజేశ్వరి (75) సం తన కొడుకు సిరిపురం రమేష్ 5 సంవత్సరాలుగా భోజనం పెట్టడం లేదని నోటికి వచ్చినట్లు తిడుతూ,కొడుతున్నారని తన భర్త సిరిపురం ఓంకార్ 12 సంవత్సరాల క్రితం మృతి చెందాడని తన భర్త తండ్రి కుమ్మరి కుంటలో ఇచ్చిన ఐదున్నర ఎకరాల భూమిని సైతం రమేష్ రిజిస్ట్రేషన్ తనతో చేపించుకున్నారని భూమిని సైతం చదును చేపించేందుకు తానే ?1,50,000 రూపాయలు తన కొడుకు ఇచ్చారని ప్రస్తుతం గాంధీనగర్ లో ఉన్న ఇల్లు తన భర్త తన దేనని తనను తీవ్రంగా ఇబ్బందులకు చేస్తున్నారని అధికారుల దగ్గర కన్నీటి పర్వతం అయింది.తనకు బుక్కెడు బువ్వ పెట్టేలా అధికారులు చొరవ చూపాలని వేడుకొంది.